

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు




ముగిసిన బడ్జెట్ సమావేశాలు 11

అసెంబ్లీ నిరవధిక వాయిదా

# వెల్త్, హెల్త్, హ్యాపీనెస్..

## ఇదే స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ సారాంశం

- పది సూత్రాలతో విజన్ రూపకల్పన
- 17 లక్షల మంది సమాచార భాగస్వామ్యం
- మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ ధ్యేయం
- పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధి, ఉపాధి కల్పనే లక్ష్యం
- పెట్టుబడి తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచుతాం

4

- గత పాలకులు ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారు
- చరిత్రలో ఎవ్వరూ చేయనన్ని తప్పులు చేశారు
- రౌడీ రాజకీయాలుంటే పెట్టుబడిదారులు రారు
- టీమ్ లీడర్‌గా రాష్ట్రాన్ని ముందుండి నడిపిస్తా
- 5వ సారి ముఖ్యమంత్రిగా శాసన సభకు వస్తా
- స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్‌పై సభలో సీఎం చంద్రబాబు



## జగన్ రాష్ట్రం పరువు తీశారు!

నిప్పులు చెరిగిన సీఎం చంద్రబాబు

- అదానీ వ్యవహారంలో ఆచితూచి అడుగులు
- అమెరికా కోర్టులో ఛార్జిషీట్‌ను అధ్యయనం చేస్తున్నాం
- అన్ని కోణాల్లో పరిశీలించి నిగ్గు తేలుస్తాం

6



## మీ చేతుల్లోనే ఏపీ!

- కేంద్రంతో చర్చించి ప్రాజెక్టులు తేవాలి
- పార్లమెంట్ సెషన్స్ వేదిక చేసుకోండి
- దెబ్బతిన్న ఏపీ బ్రాండ్ పునరుద్ధరించాలి
- ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

2



శాసనసభ కమిటీల ఎన్నిక సందర్భంగా ఓటేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## లోకాయుక్త స్ఫూర్తిని కొనసాగిస్తాం

- మండలిలో లోకాయుక్త సవరణ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేష్

7



## తప్పు చేసిన వారిని వదిలేది లేదు

- మంత్రి లోకేష్ స్పష్టీకరణ

7

మంత్రి లోకేష్ ఫ్లోర్ మేనేజ్‌మెంట్‌తో..

## అవాక్కయిన వైసీపీ!



- యువనేత రంగంలోకి దిగడంతో సభకు రాకుండా పలాయనం
- లాంఛన ప్రాయమైన ఆర్థిక కమిటీల ఎన్నిక

6

## పోలవరం ఎత్తు తగ్గించే ప్రసక్తే లేదు

- సాక్షి, వైసీపీపై నిప్పులు చెరిగిన మంత్రి నిమ్మల
- మండలిలో అంకెలు, ఆధారాలు, జీవోల ప్రదర్శన
- ఎత్తు తగ్గింపు ప్రతిపాదన పాపం జగన్‌దేనని నిరూపణ
- వైసీపీ అబద్ధాలకు, ఆరోపణలకు ఒక్క ఆధారమైనా చూపించాలని సవాల్

5

## కేసులు మాఫీ చేయిస్తామని రూ.38 లక్షలు దండుకున్నారు

- మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అనుచరుల నిర్వాకం
- డబ్బులు అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధిత మహిళల ఫిర్యాదు

9

## 50 లక్షల మైలురాయికి దీపం-2 లబ్ధిదారులు

- మూడువారాల్లోనే రికార్డు స్థాయిలో నమోదు
- అర్హులైన ప్రతిఒక్కరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు
- వైసీపీ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

7

చైతన్యరథం

# మీ చేతుల్లోనే ఏపీ!

- కేంద్రంతో చర్చించి ప్రాజెక్టులు తేవాలి
- పార్లమెంట్ సెషన్స్ వేదిక చేసుకోండి
- దెబ్బతిన్న ఏపీ బ్రాండ్ పునరుద్ధరించాలి
- ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఎంపీలతో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ భేటీ ముగిసింది. ఏపీకి రావాల్సిన ప్రాజెక్టులపై కేంద్రంతో చర్చిస్తామని ఎంపీలు స్పష్టం చేశారు. చంద్రబాబు ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. 2047 విజన్ డాక్యుమెంట్ ప్రధాన లక్ష్యంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని ఎంపీలు తేల్చి చెప్పారు. 2047 విజన్ డాక్యుమెంటుకు కేంద్ర సహకారం అవసరమన్నారు. పార్లమెంట్ సమావేశాలను ఒక వేదికగా వాడుకొని ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో జగన్ ఏపీ బ్రాండును దెబ్బ తీశారని మండిపడ్డారు. ఏపీకి రావాల్సిన పెట్టుబడులు జగన్ చర్యలవల్ల పక్క రాష్ట్రాలకు వెళ్లాయని పేర్కొన్నారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ తీసుకొస్తామని తెలిపారు.

ఏపీకి పెట్టుబడులు ఎలా తీసుకురావాలనే దానిపై ఒక డాక్యుమెంట్‌తో ముందుకు వెళు న్నామన్నారు. సెకి ఒప్పందంపై అన్ని కోణాల్లో రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని వివరించారు. న్యాయనిపుణుల సలహాకు అనుగుణంగా ప్రభుత్వం వెళ్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో విచారణ చేపట్టవచ్చా? అనే కోణాన్ని సీఎం పరిశీలిస్తున్నారని నేతలు వెల్లడించారు. ఏపీ ఎంత అప్పుల ఊబిలో ఉంది అనేది గత సమావేశాల్లో పార్లమెంట్ దృష్టికి తీసుకువెళ్లామని పలువురు నేతలు స్పష్టంచేశారు. ఏపీకి ముఖ్యమైన ప్రాజెక్టు పోలవరమని.. పోలవరానికి నిధులు తీసుకొచ్చి ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. అమరావతిని ముందుకు తీసుకువెళ్తామని తేల్చి చెప్పారు. కూటమికి ఉన్న 21మంది ఎంపీలు పార్లమెంట్ సమావేశాల్లో సమయానుకూలంగా స్పందిస్తామన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌కు ఏపీ నరెడ్కో విరాళం

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అందజేసిన ప్రతినిధులు | స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అద్భుతమంటూ ప్రశంసలు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నరెడ్కో) ప్రతినిధులు అన్నారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబును నరెడ్కో ప్రతినిధులు కలిశారు. రూ.75 లక్షల చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధికి అందించారు. గతంలో అందించిన రూ.25 లక్షలతో కలిపి మొత్తం రూ.కోటి విరాళాన్ని అందజేసినట్లయింది. ఈ సందర్భంగా నరెడ్కో ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని ఉపసంహరించుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. తద్వారా ప్రజల ఆస్తులకు రక్షణ లభించిందని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలుపరచడం ద్వారా రాష్ట్ర నిర్మాణ రంగానికి ఎంతో మేలు చేశారు. రియల్ ఎస్టేట్ రంగం, భవన నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో భూముల విలువ పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని ఏడాదిపాటు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. నరెడ్కో వినతిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా రంగాలు గాడిలో పడేందుకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో నిర్మాణరంగం కీలకమైనదన్నారు. మధ్యతరగతి వారికి అందుబాటు ధరల్లో నాణ్యమైన గృహ నిర్మాణాలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడులు, పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు అందించాలన్న ప్రభుత్వ ఆలోచన వినూత్నమైనదని, దీనివల్ల రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి వేగం పుంజుకుని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని నరెడ్కో ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. భవన నిర్మాణాలకు సంబంధించి సింగిల్ విండో అనుమతులు అందించడం ఆ రంగ అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాల ద్వారా నిర్మాణరంగం పూర్వవైభవం సంతరించుకుంటుందని చెప్పారు. నిర్మాణరంగం ఆధారంగా ఎన్నో పరిశ్రమలు ఏర్పాటవుతాయి, తద్వారా ఉపాధి కల్పన పెరుగుతుంది రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వారిలో నరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్‌కుమార్, యాగంటి దుర్గాప్రసాద్, తాళ్ళూరి శివాజీ, సెక్రటరీ జనరల్ మామిడి సీతారామయ్య, కోశాధికారి చావా రమేష్ బాబు, అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ పట్టాభిరామ్ తదితరులు ఉన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాన్ని అందిస్తున్న ఏపీ హొటల్స్ అసోసియేషన్ సభ్యులు. చిత్రంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధికి రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన డ్వాక్రా మహిళలు రూ.9 లక్షల విరాళాన్ని అందించారు. అసెంబ్లీలో సీఎం చంద్రబాబును కలిసి చెక్కు అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి
సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




## చంద్రన్న పెళ్లి కానుకలు - పేదల పెన్నిధి చంద్రన్న

1. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వధువులకు పెళ్లి పీటలపైనే కానుకలు
2. 2018-19 ఒక్క ఏడాదిలోనే 79,707 మందికి రూ.307 కోట్లు
3. గిరిపుత్రిక పేరుతో గిరిజన వధువులకు రూ.50 వేలు
4. దుల్హన్ పేరుతో ముస్లిం మైనారిటీ వధువులకు రూ.50 వేలు
5. ఎస్సీలకు రూ.40 వేలు... బీసీలకు రూ.35 వేలు
6. కులాంతర వివాహాలు చేసుకున్న గిరిజనులు, ఎస్సీలకు రూ.75 వేలు
7. కులాంతర వివాహం చేసుకున్న బీసీలకు రూ.50 వేలు



చైతన్యరథం

# వెల్త్, హెల్త్, హ్యాపీనెస్..

## ఇదే స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ సారాంశం

- పది సూత్రాలతో విజన్ రూపకల్పన
- 17 లక్షలమంది సమాచార భాగస్వామ్యం
- మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ ధ్యేయం
- పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధి, ఉపాధి కల్పనే లక్ష్యం
- పెట్టుబడి తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచుతాం
- అదానీ అంశంలో వాస్తవాలనుబట్టి ఏంచేయాలో నిర్ణయిస్తాం
- గత పాలకులు ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారు
- చరిత్రలో ఎవ్వరూ చేయనన్ని తప్పులు చేశారు
- రౌడీ రాజకీయాలుంటే పెట్టుబడిదారులు రారు
- టీమ్ లీడర్‌గా రాష్ట్రాన్ని ముందుండి నడిపిస్తా
- 5వసారి ముఖ్యమంత్రిగా శాసన సభకు వస్తా
- స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమన్వయం చేస్తూ పాలనను సాగిస్తున్నట్టు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు చారిత్రక తీర్పునిచ్చారని.. రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రారన్నారు. శాసనసభలో 'స్వర్ణాంధ్ర-2047' డాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'వెల్త్, హెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో డాక్యుమెంట్‌ను రూపొందించామని ప్రకటించారు.

'2047నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు. మనం స్వర్ణాంధ్ర-2047 నినాదంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది. నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. 2047నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారు" అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

'1999లోనే విజన్ 2020కి రూపకల్పన చేశాం. 1995లో సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఖజానా ఖాళీగా ఉంది. నాడు రూపొందించిన విజన్‌తోనే హైదరాబాద్ సంపద సృష్టి కేంద్రంగా మారింది. నేడు స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్‌కు పునాది వేస్తున్నాం. ఈ విజన్‌ను దుర్మార్గులు వస్తే తప్ప ఎవరైనా కొనసాగిస్తారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలు ఉండాలి. అభద్రతా భావాన్ని ప్రేరేపిస్తే పెట్టుబడిదారులు రాష్ట్రానికి రావాలా? వద్దా? అని ఆలోచిస్తారు. గ్లోబల్ థింకర్స్‌గా తెలుగువారున్నారు. అతిపెద్ద 5వ ఆర్థిక వ్యవస్థగా మన దేశం ఉంది. 2047కి అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండేందుకు వికసిత్ భారత్ విజన్‌ను ప్రధాని రూపొందించారు. రాష్ట్రాలు అభివృద్ధి అయితేనే.. దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాలను దూరదృష్టితో ఆలోచిస్తుంది. ఇప్పటి వరకు 5సార్లు ఈ విజన్ డాక్యుమెంట్‌పై పారిశ్రామికవేత్తలు, ప్రజలతో మాట్లాడాం. త్వరలోనే దీన్ని ప్రారంభిస్తాం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

'464 మండలాలు, 106 మున్సిపాలిటీలు, 1.18 కోట్లమంది ప్రజలతో మాట్లాడి, 10,078 సమావేశాలు నిర్వహించి మంత్రులు, ఎమ్మెల్యేలు, విద్యార్థులను భాగస్వాములను చేశాం. మొత్తంగా 17 లక్షలమంది విజన్‌కు అభిప్రాయాలు తెలిపారు. అందులో 56 శాతం మంది మహిళలు, 28 శాతం విద్యార్థులు, యువత, 17 శాతం రైతులు, 5 శాతం సీనియర్ సిటిజన్స్ సూచనలు చేశారు. దేశంలో ఎన్నో విజన్లు తయారు చేశారుగానీ 17 లక్షలమంది భాగస్వాములు కావడం ఇదే ప్రథమం' అని చంద్రబాబు వివరించారు.

### పది సూత్రాలతో ముందుకెళ్తున్నాం

'10 ప్రధాన సూత్రాలతో ముందుకెళ్తున్నాం. దీనిపైనే మన ఆర్థికవ్యవస్థ, భవిష్యత్ ఆధారపడి ఉంది. పేదరిక నిర్మూలన, ఉద్యోగాలు, స్కిల్స్, మానవ వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణ, వ్యవసాయంలో టెక్నాలజీ, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, విద్యుత్-ఇంధనాల ఖర్చు తగ్గింపు, ఉత్పత్తిని పెంచడం, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్నాలజీ సూత్రాలతో ముందుకెళ్తున్నాం. పేదరిక నిర్మూలనకు ఏంచేయాలో ఆలోచిస్తున్నాం. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పించాలన్న విజన్ డాక్యుమెంట్‌ను బాధ్యతగా తీసుకుంటాం. మానవ వనరుల అభివృద్ధి జరగాలి. అందరికీ తిండిపెట్టే రైతులు కష్టాల్లో ఉన్నారు. రైతుల పెట్టుబడి వ్యయం తగ్గిస్తాం. అందరిలో గౌరవంగా ఉండేలా చేస్తాం. టెక్నాలజీ ప్రోత్సహించి రైతులను ఆదుకుంటాం. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్‌లో మన దేశం చేసే వ్యయం 14 శాతంగా ఉంది. భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గుతుంది. ఎలక్ట్రిక్ వెహికల్ వినియోగం పెరుగుతుంది. మన ఉత్పత్తులకు బ్రాండ్ లేకపోవడం వల్ల అదనపు ఆదాయం రావడం లేదు. ఏపీలో తయారయ్యే ప్రతి వస్తువుకూ బ్రాండ్ తీసుకొస్తాం. ఇప్పటికీ దోమల వల్ల మలేరియా, డెంగ్యూతో ఇబ్బందులు పడుతున్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో రోగాలు వస్తున్నాయి. అందుకే రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా మార్చేందుకు పని చేస్తున్నామని' చంద్రబాబు వివరించారు.

### పీ4 విధానంతో పేదరిక నిర్మూలన

పీ4 విధానంతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది. ఉన్నతస్థానంలో ఉన్న 10శాతం మంది అట్టడుగున ఉన్న 10 శాతం మందిని దత్తత తీసుకోవాలని కోరుతున్నాను. ప్రజల దయవల్ల మనం ఇక్కడిదాకా వచ్చాం. ప్రజల దయవల్ల పరిశ్రమ దారులు పెద్దవాళ్లు అయ్యారు. ఈ నేపథ్యంలో పేదల గురించి ఆలోచించాల్సి ఉంది. ప్రజలే దేశానికి పెద్ద ఆస్తి. ఏ దేశంలో లేనివిధంగా మనకు మానవ వనరులు ఉన్నాయి.లక్షల కోట్లు సంపాదించేవారున్నారు. మూడు పూటలా తిండిలేక అల్లాడుతున్నవారున్నారు. అందుకే ఆర్థిక అసమానతలు తగ్గించాల్సి ఉంది. బాగా చదువుకున్న వాళ్లు చదువుకు తగ్గ ఉద్యోగం లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి స్థలం, నీటి వసతి, 24 గంటలూ విద్యుత్, క్లీన్ ఎనర్జీ, సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, డిజిటల్ కనెక్టివిటీ ఉండాలి. పేదలకు సూర్యఘర్ కింద సబ్సిడీలో సోలార్ ఏర్పాటు చేస్తాం. దీనివల్ల విద్యుత్‌ఛార్జీలు తగ్గే అవకాశం ఉంటుంది. ఒక కుటుంబానికి ఏం కావాలో కుటుంబాన్ని యూనిట్‌గా పెట్టుకుని పైకి తీసుకొస్తాం. ఒక కుటుంబం -ఒక ఎంట్రపెన్యూర్ మన లక్ష్యం. ప్రతి కుటుంబానికి సోషల్ సెక్యూరిటీ ఉండాలి. అందరికీ ఆదాయం పెరిగే మార్గం చూపిస్తాం. అందరికీ ఆరోగ్యం, ఎడ్యుకేషన్, స్కిల్స్ కూడా అందేలా ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు ప్రకటించారు.

### ఉద్యోగితను బట్టి ప్రోత్సాహకాలు

'ఏ దేశానికి లేని విధంగా మనకు వారసత్వం ఉంది. కుటుంబ విలువల గురించి అందరికీ తెలియాలి. ఆర్థిక, కుటుంబ భద్రత ఉండాలి. ఇంట్లో అందరికీ పనుంటే సంతోషంగా ఉంటాం. శక్తికి తగ్గ పని కల్పించడం మన బాధ్యత. ప్రపంచస్థాయి ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఒక్కరిలో నైపుణ్యం తీసుకురావడం, ఉన్న నైపుణ్యాన్ని మెరుగుపరుస్తాం. దేశంలో చాలా రాష్ట్రాల్లో కులగణన చేపడితే మనం నైపుణ్య గణన చేపట్టాం. ఎవరికి నచ్చిన సమయంలో వారు పని చేసుకునే విధానం కూడా ఇప్పుడు వచ్చింది. ఇంట్లో కూర్చుని పని చేసుకునే విధానం కూడా వచ్చింది. నైబర్ హుడ్ వర్కింగ్ విధానం తీసుకొచ్చేందుకు ఆలోచిస్తున్నాం. వర్క్‌స్టేషన్లు కూడా ఏర్పాటు చేస్తే వారికి నచ్చినన్ని రోజులు అక్కడే చేయవచ్చు. త్వరలోనే ఈ పాలసీ తెస్తాం. వైట్ కాలర్, బ్లూకాలర్ ఉద్యోగాలు కల్పిస్తాం. ఎంఎస్ఎంఈలలో పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పిస్తాం. ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్‌ను కూడా ప్రమోట్ చేస్తాం. 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నాం. ఏ ప్రోత్సాహకం ఇచ్చినా ఉద్యోగితను కల్పించడమే ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. పాపులేషన్ మేనేజ్మెంట్ పైనా శ్రద్ధ పెట్టాల్సి ఉంది. దీనిపై ప్రత్యేక కార్యక్రమాలు కూడా చేపడతాం. కరికులమ్‌ను భవిష్యత్‌కు అనుగుణంగా మార్చుతాం' అని చంద్రబాబు అన్నారు.

'నీటి సంరక్షణ ముఖ్యం. ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీళ్లు అందించాలి. పరిశ్రమలకు కూడా నీరు అందించాల్సి ఉంటుంది. సుస్థిరంగా నీటి సరఫరా జరగాలి. గోదావరినుంచి బనకచర్లకు నీటిని తీసుకెళ్తే గేమ్‌ఛేంజర్ అవుతుంది. నదుల అనుసంధానం, పోలవరం పూర్తైతే రాష్ట్రానికి తిరుగుండదు. రైతుల ఆదాయం పెంచాలి. రుణాలు సులభతరం చేయాలి. టెక్నాలజీ అందించి పెట్టుబడి తగ్గించాలి. హార్టికల్చర్‌లో 20శాతం మేర ఉత్పత్తులు పాడవుతున్నాయి. దీన్ని నివారించాల్సి ఉంది. ప్రకృతి సాగు చేపట్టిన దగ్గర నష్టం కూడా తక్కువ వాటిల్లింది. ఆక్వా, హార్టికల్చర్‌ను పెద్దఎత్తున ప్రోత్సహించాల్సి ఉంది. డీప్ టెక్నాలజీ ద్వారా ఏఐ, డ్రోన్స్, రోబోటిక్స్ టెక్నాలజీ అందించాల్సి ఉంది. ఎక్కడ దోమ, తెగులు ఉందో అక్కడే పిచికారీ చేయాల్సి ఉంది. దీనివల్ల మందుల వృథాను తగ్గించవచ్చు. గ్లోబల్ మార్కెట్ హబ్‌గా రాష్ట్రం తయారవుతుంది. మన ఆక్వా ఉత్పత్తులు ప్రపంచమంతా ఎగుమతి అవుతున్నాయి. హార్టీకల్చర్ రంగంలోనూ రాష్ట్రం హబ్‌గా మారుతుంది. మామిడి, అరటి, మిర్చి, కాఫీ, నూనె గింజలకు ప్రత్యేక హబ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రైతుల సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూడాల్సి ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

'రోడ్లు సరిగా లేవు. భయంకరంగా గుంతలున్నాయి. అవి సరిదిద్దాల్సి ఉంది. మెగా పోర్టులు, పోర్టులతో రహదారులను అనుసంధానించాల్సి ఉంది. ఇప్పటికే 3 అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులు ఉన్నాయి. అవసరమైనన్ని ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేసుకుంటే రవాణా సౌకర్యం పెరుగుతుంది. 2 కోస్టల్ ఎకనామిక్ జోన్స్ కూడా ఏర్పాటు చేస్తాం. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలతో గ్రీన్‌ఎనర్జీ ద్వారా ముందుకెళ్లొచ్చు. ఎన్టీపీసీ- ఏజీజెన్కో కలిసి రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చాయి. విశాఖలో మోదీ శంకుస్థాపన చేస్తారు. ఏపీని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తయారు చేయాల్సి ఉంది. వాతావరణ మార్పులతో వర్షాలు సరిగా పడటం లేదు. వేడి పెరిగిపోతుంది. ఇవన్నీ బ్యాలెన్స్ చేయాలంటే గ్రీన్ ఎనర్జీ అవసరం' అని వివరించారు.

### స్వచ్ఛ ఆంధ్రను ప్రమోట్ చేస్తున్నాం

'స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వచ్ఛ ఆంధ్రాను ప్రమోట్ చేస్తాం. ఒకప్పుడు ఆడబిడ్డలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడేవారు. అవమానపడేవారు. ఆత్మగౌరవం పేరుతో ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించాం. స్వచ్ఛభారత్- స్వచ్ఛాంధ్ర మనందరి కల. స్వచ్ఛాంధ్ర విధానాన్ని ఉద్యమంలా తీసుకెళ్తాం. మోసాలు, బెదిరింపులు చేస్తే పర్యాటకులు, పారిశ్రామికవేత్తలు రారు. నమ్మకం కలిగించేలా అంతా వ్యవహరించాలి. ఒకప్పుడు అక్షరాస్యత గురించి మాట్లాడేవారు. కానీ ఇప్పుడు టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాం. సమాచారం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఎంత డబ్బులున్నాయో కాదు. ఎంత డేటా ఉందనేది చూసుకోవాలి. ఐఐటీ చెన్నై కూడా ఏపీలో డీప్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తామని చెప్పింది. రాబోయే రోజుల్లో అగ్రిటెక్, మెడిటెక్, పవర్‌టెక్ రావాలి. 20 మంది చేసే పనిని ఒక డ్రోన్ చేస్తుంది. షాపు యజమాని ఏది చెప్తే రైతులు ఆ మందు కొట్టి అప్పుల పాలవుతున్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించాలి. సీనియర్ సిటిజన్స్‌కు కూడా ఎస్‌హెచ్‌జీ గ్రూపులు పెట్టి ఆర్థికంగా అభివృద్ధి చేయాల్సి ఉంది' అన్నారు.

'విజన్ ఫ్రేమ్ వర్క్ కోసం 12 స్ట్రాటజిక్ థీమ్స్ తీసుకొస్తాం. టూరిజంపై 4 శాతం జీఎస్డీపీ ఉంది. 2047నాటికి 20 శాతానికి పెరుగుతుంది. భూ ఆక్రమణలు నిరోధించేందుకు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెస్తున్నాం. దీనిపై త్వరలోనే సదస్సులు నిర్వహిస్తాం. 2047 నాటికి జనాభా 5.8 కోట్లు, అక్షరాస్యతను 100 శాతం, జీఎస్డీపీ 2.4 ట్రిలియన్ డాలర్లకు పెంపు, సగటు జీవన ప్రమాణం 85 ఏళ్లకు పెంచడం, తలసరి జీఎస్డీపీని 42 వేల డాలర్లకు పెంచడం, పట్టణీకరణ 60 శాతం,

- (మిగతా వివరాలు 5లో)

చైతన్యరథం

# పోలవరం ఎత్తు తగ్గించే ప్రసక్తే లేదు

- జీవనాడిపై జగన్ బ్యాచ్ దుష్ప్రచారం
- అవినీతి పత్రిక సాక్షి, వైసీపీపై నిప్పులు చెరిగిన మంత్రి నిమ్మల
- మండలిలో అంకెలు, ఆధారాలు, జీవోల ప్రదర్శన
- ఎత్తు తగ్గింపు ప్రతిపాదన పాపం జగన్‌దేనని నిరూపణ
- వైసీపీ అబద్ధాలకు, ఆరోపణలకు ఒక్క ఆధారమైనా చూపించాలని సవాల్

అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించే ప్రసక్తే లేదని ఏపీ జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ముందుగా నిర్ణయించినట్లే ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుతో నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆ ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించాలనే ప్రతిపాదన గత ప్రభుత్వ హయాంలోనే తెరమీదకు వచ్చిందన్నారు. శాసన మండలిలో శుక్రవారం సభ్యుల ప్రశ్నలకు మంత్రి నిమ్మల సమాధానమిచ్చారు. తగ్గించిన ఎత్తు ప్రకారం అవసరమైన నిధులను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి అప్పటి సీఎం జగన్ లేఖలు రాశారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను సభలో చూపించారు. 2020 వరకు ఫేజ్ 1, 2 అనేది లేదని, ఆ తర్వాతే రెండు ఫేజ్‌లుగా మార్చారని విమర్శించారు. చేసిందంతా చేసి ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లకు తగ్గిస్తున్నారంటూ వైసీపీ సభ్యులు తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సాక్షిలో రాసిన తప్పుడు వార్తలను వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలాగా తాము మోసం, దగా చేయబోమని, పూర్తి స్థాయి ఎత్తులోనే ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు.

## వైసీపీ హయాంలోనే ఎత్తు తగ్గింపు ప్రతిపాదన

2014-19 మధ్య అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన పనులను ఆధారాలతో సహా మంత్రి వివరించారు. తరువాత వచ్చిన (2019-24) వైసీపీ ప్రభుత్వం పోలవరానికి ఎలా ఉరివేసింది, ఏ రకంగా అన్యాయం చేసిందీ చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో వైసీపీ ప్రభుత్వం జరిపిన ఉత్తర, ప్రత్యుత్తరాలను తేదీలతో సహా చదివి వినిపించి వైసీపీ దుష్ప్రచారాన్ని, చెబుతున్న అబద్ధాలను బట్టబయలు చేశారు. వైసీపీ సభ్యులకు దమ్ముంటే పోలవరం ఎత్తు తగ్గింపు అనే పచ్చి అబద్ధాన్ని నిరూపించే ఒక్క ఆధారాన్నయినా చూపించాలని సవాలు విసిరారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది జగన్ ప్రభుత్వమే అని, ఈ వాస్తవాలు ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించారని, ప్రాజెక్టును బ్యారేజ్‌గా మార్చేశారని పదే పదే వైసీపీ వాళ్ళ విష పత్రిక సాక్షి ద్వారా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో 2019 ఎన్నికల ముందు వరకు 41.15 మీటర్లకు ఎత్తు తగ్గింపు, ఫేజ్-1, ఫేజ్-2 అనే ప్రతిపాదనలే లేవన్నారు. ఈ అంశాలు ఎక్కడైనా రికార్డుల్లో ఉంటే చూపించాలన్నారు. తానేమీ అబద్ధాలు చెప్పడం లేదని, రికార్డుల్లో నమోదైన అధికారిక సమాచారం ప్రకారమే చెబుతున్నానని మంత్రి నిమ్మల ఉద్ఘాటించారు.

## ప్రజలకు వాస్తవాలు తెలియాలనే..

టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2019, ఫిబ్రవరి 18న మొత్తం ప్రాజెక్టు వ్యయానికి రూ.55,548 కోట్లకు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదం తెలిపినట్లు స్పష్టంగా ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 2020లో జరిగిన రివైజ్డ్ కాస్ట్ కమిటీ సమావేశంలో వ్యయం అంచనాలను రూ.47 వేల కోట్లకు తగ్గించారు. కుడి కాలువ నీటి సామర్థ్యం 17,500 క్యూసెక్కుల నుండి 11,650 క్యూసెక్కులకు తగ్గించారు. ఎడమ కాలువ సామర్థ్యం 17500 క్యూసెక్కులు ఉంటే దాన్ని, 8,122 క్యూసెక్కులకు తగ్గించి ప్రతిపాదనలు పంపారని మంత్రి విమర్శించారు. మండలిలోని వైసీపీ సభ్యులకే కాదు, రాష్ట్ర ప్రజలందరికీ వాస్తవాలు తెలియాలనే ఈ విషయాలు చెబుతున్నానన్నారు. తాను వైసీపీ నాయకుల మాదిరి ఎమైనా పొరపాటు మాట్లాడినా, తాను చూపించేవి ఫేక్ డాక్యుమెంట్లు అని తేలినా, తనపై ఎటువంటి చర్యలైనా తీసుకోవచ్చని మంత్రి నిమ్మల సవాల్ చేశారు.



## జగన్ పాలనలోనే ఎత్తు తగ్గింపు ప్రతిపాదనలు

ఒరిజినల్ డీపీఆర్‌లో లేకపోయినప్పటికీ 41.15 మీటర్ల ఎత్తులో ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలంటూ నాటి ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ 2022, జనవరి 10వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) సీఈవోకు లేఖ రాశారు. అదే విధంగా 2023, మే 23వ తేదీన నాటి పోలవరం ప్రాజెక్టు సీఈ సుధాకర్ బాబు.. ఫేజ్-1 కు సంబంధించి 41.15 మీటర్ల ఎత్తుకే రూ.16,870 కోట్లు ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ రాశారు. అదే ఏడాది జూన్ 5వ తేదీన నాటి పీపీఏ సీఈవోకు ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ మరో లేఖ రాస్తూ 41.15 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి సవరించిన అంచనాల మేరకు రూ.17,144 కోట్లు ఇవ్వాలని కోరారు. ఆ ఏడాదిలోనే జూలై 6న పీపీఏ మెంబర్ సెక్రటరీకి రాసిన లేఖలో 41.15 మీటర్ల ఎత్తులో ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.23 వేల కోట్లు ఇవ్వాలని సీఈ సుధాకర్ బాబు కోరారు. అదే సుధాకర్ బాబు తిరిగి ఆగస్ట్ 2వ తేదీన సీడబ్ల్యూసీ ఛీఫ్ ఇంజనీర్‌కు రాసిన లేఖలో 41.15 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి రూ.37,059 కోట్లు ఇవ్వాలని కోరారు. ఆ విధంగా ఫేజ్-1, ఫేజ్-2 అని, 41.15 మీటర్ల ఎత్తు అనే దిక్కుమాలిన ప్రతిపాదన గత వైసీపీ ప్రభుత్వంలోనే కేంద్ర ప్రభుత్వం దగ్గరకు జగన్‌మోహన్ రెడ్డి తీసుకెళ్ళాడు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రుల మాదిరి తాను పర్సంటూ, అర పర్సంటూ, బుల్లెట్ దిగిందా అంటూ పిచ్చి మాటలు చెప్పటం లేదని, వాస్తవాలు చెబుతున్నానని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

## వైసీపీ హయాంలోనే నిర్ణయం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక 41.15 మీటర్ల ఎత్తుకే పోలవరం నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందంటూ అవినీతి సాక్షి పత్రిక, వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెబుతున్నారు. వాస్తవానికి వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఈ ఏడాది ఫిబ్రవరి 29వ తేదీన జరిగిన పబ్లిక్ ఇన్వెస్ట్ మెంట్ బోర్డ్ సమావేశంలో 41.15 మీటర్ల ఎత్తులో ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.12,157 కోట్లు విడుదల చెయ్యాలనే నిర్ణయం తీసుకున్నారు. ఆ సమావేశం మినిట్స్ ప్రతులను మంత్రి నిమ్మల సభలో చూపించారు. ఈ మినిట్స్ ఆధారంగానే కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి వివరించారు. ఈ దుర్మార్గాలన్నీ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని దుయ్యబట్టారు. 45.72 మీటర్ల ఎత్తులో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నిమ్మల ఉద్ఘాటించారు. పోలవరం పూర్తి చేసి నదులను అనుసంధానించి గోదావరి జలాలను రాయలసీమకు, ఉత్తరాంధ్రకు తరలించటం ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని స్పష్టం చేశారు.

# వెల్త్, హెల్త్, హ్యాపీనెస్..

## ఇదే స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ సారాంశం

(4వ పేజీ తరువాయి)

నిరుద్యోగిత రేటును 2 శాతానికి తగ్గించడం, ఎగుమతులు 450 బిలియన్ డాలర్లకు పెంచడం స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌లో లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చంద్రబాబు వివరించారు.

### పబ్లిక్ పాలసీలే ప్రగతి చక్రాలు

'పబ్లిక్ పాలసీలు ప్రజల జీవితాలను మార్చుతాయి. ఇప్పటికే ఇసుక, లిక్కర్, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ, ఏపీ ఎంఎస్ఎంఈ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలెప్మెంట్ పాలసీ, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీ, ఏపీ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ, ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ, టూరిజం పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, డ్రోన్ పాలసీ, న్యూ వాటర్ పాలసీ, స్కిల్ డెవలెప్మెంట్ పాలసీ, స్క్రాపింగ్ ఆఫ్ టు చైల్డ్ నార్మ్స్ పాలసీలను తెచ్చాం. ఈ పాలసీల ప్రభావం అప్పుడే కనబడుతోంది. ఏపీఐఐసీ ద్వారా భూమి కేటాయిస్తే రూ.3,500 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 9,573 మందికి ఉద్యోగాలు వస్తాయి. మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌ను స్ట్రీమ్ లైన్ చేయడం ద్వారా రూ. 4 వేల కోట్ల పెట్టుబడులు వచ్చి 30 వేలమందికి, ఎస్ఐపీబీ ద్వారా రూ.73 వేల కోట్ల పెట్టుబడులతో 27,891 మందికి, ఎస్ఐపీబీ ఎనర్జీ రంగంలో రూ.11,900 కోట్లతో 6,075 మంది, ఎన్టీపీసీ రూ.1,81,000 కోట్ల పెట్టుబడి ద్వారా 1,22,500 మందికి, ఎన్‌హెచ్‌పీసీ ద్వారా రూ.లక్ష కోట్లతో 7 వేల మందికి, రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ రూ.65 వేల కోట్ల ద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. మొత్తంగా ఇప్పటికి రూ. 4,38,400 కోట్ల పెట్టబడులకు ఒప్పందాలు జరిగాయి. తద్వారా 4,53,039 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి' అని చంద్రబాబు వివరించారు.

### రాజధాని పనులు ప్రారంభిస్తాం

'పాత టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలుస్తాం. డిసెంబర్ 15నుంచి రాజధాని పనులు ప్రారంభిస్తాం. ఎమ్మెల్యేలు, గ్రూప్ డి, గ్రూప్ బి, ఆల్ ఇండియా సర్వీస్, జడ్జీల బంగ్లాలు, హైకోర్టు, అసెంబ్లీ, సెక్రటేరియట్ టవర్లు కూడా మూడేళ్లలోపే పూర్తి చేస్తాం. రూ.50 వేల కోట్ల ప్రాథమిక అంచనాతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం కూడా పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు మంజూరు చేసింది.

ఐదేళ్లలో మేము 72 శాతం పనులు పూర్తిచేస్తే గత ప్రభుత్వం కేవలం 3.8 శాతం పనులు మాత్రమే పూర్తి చేసింది. డయాఫ్రం వాల్ పనులు కూడా 2026 మార్చి నాటికి పూర్తిచేస్తాం. పోలవరం ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం'అని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

### రాష్ట్రస్థాయిలో విజన్ మేనేజ్‌మెంట్ యూనిట్

'రాష్ట్రస్థాయిలో విజన్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. దీంతోపాటు జిల్లా, మండలస్థాయిలోనూ విజన్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. ప్రాథమిక, పారిశ్రామిక, సేవా రంగాల్లో జీఎస్డీపీని పర్యవేక్షిస్తాం. పాలనలో జవాబుదారీతనం తీసుకొస్తాం. కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాటికి పరిష్కారమార్గం చూపిస్తాం. అధికారులకు కూడా పిలుపు ఇస్తున్నా. రాష్ట్రం ఐదేళ్ల విధ్వంసంతో తీవ్రంగా నష్టపోయింది. దక్షిణ భారతదేశంలో తక్కువ ఆదాయం, తక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం ఏపీ. మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరుతున్నా. డిసెంబర్ 1నుంచి నేను కూడా గేర్ మార్చుతా. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించుకుని చరిత్ర సృష్టించాలి. టీమ్ లీడర్‌గా ముందుండి నడిపిస్తా. నేను ఐదోసారి కూడా ముఖ్యమంత్రిగా వస్తా. ప్రజలకు మంచి చేస్తే వాళ్లే మళ్లీ గెలిపిస్తారు. నియోజకవర్గాలపై ఎమ్మెల్యేలకు కూడా బాధ్యత ఉంది. నియోజకవర్గాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మీపై ఉంది. మీకు పూర్తిగా సహకరిస్తా. మనం తెచ్చిన 2047 విజన్‌ను కూడా సాధ్యం చేస్తాం' అని చంద్రబాబు ప్రకటించారు.

'రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేశారు. వాటికి వడ్డీలు కట్టాలి. ఆదాయం పెంచి ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సి ఉంది. అభివృద్ధికి డబ్బులు ఖర్చు చేస్తేనే సంపద వస్తుంది. గత ఐదేళ్లూ మూడు ముక్కలాటలాడి రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఐదేళ్ల సమయాన్ని వృధా చేశారు. పోలవరం పూర్తి చేసి ఉంటే వ్యవసాయం బాగా అభివృద్ధి జరిగేది, రైతులు బాగుపడేవారు. రైతులకు కొనుగోలు శక్తి పెరిగితే ఆదాయం పెరిగేది. 2047 విజన్‌ను త్వరలోనే ప్రారంభిస్తాం. మారిన పరిస్థితులకు అనుగుణంగా వెర్షన్‌లు మారుతుంటాయి. విజన్ 5.0 తీసుకొస్తాం. అదానీ అంశంలో వాస్తవాలు బయటికొస్తే ఏంచేయాలో నిర్ణయిస్తాం. ఈ అంశాన్ని ప్రస్తావించిడానికి కూడా ఇబ్బంది కరమైన పరిస్థితి కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది. మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం. అమెరికా కోర్టులో వేసిన చార్జిషీట్ మా దగ్గర ఉంది. చార్జిషీట్ అధ్యయనం చేసి ఏంచేయాలో నిర్ణయం తీసుకుంటాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.



చైతన్యరథం

# జగన్ రాష్ట్రం పరువు తీశారు!

## నిప్పులు చెరిగిన సీఎం చంద్రబాబు

- అదానీ వ్యవహారంలో ఆచితూచి అడుగులు
- అమెరికా కోర్టులో ఛార్జిషీట్‌ను అధ్యయనం చేస్తున్నాం
- అన్ని కోణాల్లో పరిశీలించి నిగ్గు తేలుస్తాం

అమరావతి(చైతన్యరథం): వైసీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసేలా ప్రవర్తించారని సీఎం చంద్రబాబు విమర్శించారు. శాసనసభ సమావేశాల్లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జగన్ చేసిన అవినీతి అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి ఉందన్నారు. సౌర విద్యుత్ ఒప్పందంలో గౌతం అదానీ నుంచి జగన్‌రెడ్డి రూ.1750 కోట్ల మేర లంచం తీసుకున్నారంటూ వచ్చిన ఆరోపణలను నిశితంగా గమనిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది. మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా చూస్తాం. అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్ కూడా మా దగ్గర ఉంది. దీనిపై అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం పోకుండా, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు భంగం కలగకుండా వ్యవహరిస్తామన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం సంయమన ధోరణితో మాట్లాడినప్పటికీ అమెరికా కోర్టులో అదానీ వ్యవహారంలో దాఖలైన చార్జిషీటు విషయంలో అధికార కూటమి నేతలు తీవ్రంగానే స్పందించారు. టీడీపీ సీనియర్ నేత బుచ్చియ్యచౌదరి తీవ్ర స్వరంతో జగన్‌పై విరుచుకు పడ్డారు. అవకాశం కోసం ఎదురు చూస్తున్న బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఘాటుగా స్పందించారు. ఎన్నికల ముందే వైసీపీ నుండి బయటలకు వచ్చి టీడీపీలో చేరిన మైలవరం ఎమ్మెల్యే తనకున్న సమాచారంతో చర్చను వేడెక్కించారు.

బీజేపీ శాసనసభ పక్ష నేత విష్ణుకుమార్ రాజు షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో ఏ కుంభకోణం జరిగినా మాజీ సీఎం జగన్ పేరు వస్తుందని చెప్పారు. అమెరికాలో జగన్‌పై చార్జిషీట్ వేశారన్నారు. గంగవరం, కృష్ణపట్నం పోర్టులో కూడా అదానీకి వాటా ఇచ్చారని చెప్పారు. మాజీ సీఎం జగన్‌కు అదానీ రూ.1750 కోట్లు ఇచ్చారని ఆరోపించారు. అమెరికా నుంచి చాలా మంది ఫోన్ చేసి జగన్ గురించి తనను అడుగుతున్నారని చెప్పారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబును కోరారు. ఇది ప్రజా సొమ్ము కావడంతో దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర పేరు ప్రతిష్టలు దెబ్బ తింటున్నా మనం చేతులు ముడుచుకొంటే ఎలా అని ప్రశ్నించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా మనం చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దేశం అంతా, రాష్ట్రం అంతా, ప్రపంచం అంతా జగన్మోహన రెడ్డి పేరు తెలిసిపోయిందని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. ఇప్పటి వరకూ స్కామ్ జరిగితే రాష్ట్రానికే పరిమితం అనుకుంటే ఇప్పుడు ఆయన స్కామ్‌ల విషయంలో అంతర్జాతీయ స్కామ్ లీడర్ అయ్యారని విమర్శించారు.

అదానీ కుంభకోణంపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సంచలన కామెంట్స్ చేశారు. ఒక్క ఛాన్స్ అంటే అందరందగ్గరకు వెళ్లామని విచారం వ్యక్తం చేశారు. జగన్ ఖ్యాతి అంతర్జాతీయంగా పాకినందుకు వైసీపీ నేతలకు ముందుగా అభినందనలు తెలపాలని ఎద్దేవా చేశారు.

ఇదిలావుండగా అమెరికా అవినీతి వ్యవహారంలో అదానీ అడ్డంగా దొరికిపోవటంతో లంచం తీసుకున్న జగన్‌రెడ్డి తప్పించుకునే ధోరణిలో మాట్లాడుతున్నారు. ఏపీ ప్రభుత్వం అదానీతో ఒప్పందం చేసుకోలేదని.. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెకీతో ఒప్పందం చేసుకున్నామని వాదించడం ప్రారంభించాడు. సౌరవిద్యుత్ మార్కెట్లో రూ. 2కే వస్తున్నా.. రెండున్నర రూపాయలు పెట్టేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించడం.. సెకీ నుంచి ప్రతిపాదన వచ్చిన మరుసటి రోజే కేబినెట్ ముందు పెట్టి ఆమోదం తీసుకోవడం, అంతకు ముందు అదానీ నాలుగు సార్లు జగన్ రెడ్డి ఆతిథ్యాన్ని స్వీకరించడం.. ఇవన్నీ జగన్ రెడ్డి లంచం తీసుకున్న విషయాన్ని ధృవీకరించేవే.

అమెరికా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్ అయిన కంపెనీలు, ఆ దేశ సంస్థల నుంచి పెట్టుబడులు స్వీకరించిన కంపెనీలు అక్కడే కాకుండా, ఏ దేశంలో అవినీతికి పాల్పడినా విచారించేందుకు అమెరికా దర్యాప్తు సంస్థలకు అధికారం ఉంటుంది. అమెరికా ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సీపీఏ) ఇందుకు వీలు కల్పిస్తోంది. ఈ చట్టం ప్రకారమే ఆ దేశ దర్యాప్తు సంస్థలు అదానీ కంపెనీల అవినీతి వ్యవహారంపై విచారణ జరిపి కేసు నమోదు చేశాయి.

### మెగావాట్‌కు రూ.25 లక్షల చొప్పున...

రూ.1750 కోట్ల మేర అదానీ నుంచి జగన్‌రెడ్డి లంచం పుచ్చుకున్నారు. దీనిని బయట పెట్టింది అమెరికా దర్యాప్తు సంస్థలు. ఈ మేరకు అమెరికా కోర్టులో ఛార్జిషీటు దాఖలయింది. మెగావాట్‌కు రూ. పాతిక లక్షల చొప్పున లెక్కగట్టి, ఒప్పందం కుదుర్చుకున్న 7 వేల మెగావాట్లకు రూ. 1750 కోట్లు జగన్ రెడ్డి లంచంగా తీసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఏపీ ప్రజలు పాతికేళ్ల పాటు అదానీకి అత్యధిక విద్యుత్ చార్జీలు కట్టాలి.. అందు కోసం జగన్‌రెడ్డి ముందుగానే తన వాటా తాను తీసేసుకున్నాడు. ఈ స్కామ్ ఇండియాలో అయితే బయటపడేదే కాదు. జగన్ రెడ్డి తీసుకున్న ఆ రూ.1750 కోట్ల గురించి గోప్యంగానే ఉండేది. కానీ జగన్ రెడ్డి రోజులు బాగోలేక ఆయన లంచాలు తీసుకున్న అదానీ గ్రూపు అమెరికా కంపెనీ నుంచి పెట్టుబడులు సేకరించింది. ఆ పెట్టుబడులు సేకరించడానికి ఆంధ్రప్రదేశ్‌తో చేసుకున్న ఒప్పందాన్ని చూపించింది. ఆ సంస్థ అమెరికా స్టాక్ మార్కెట్‌లో రిజిస్టర్ అయింది. అమెరికాకు చెందిన అత్యున్నత దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐతో పాటు,

- (మిగతా వివరాలు 7లో)

### మంత్రి లోకేష్ ఫ్లోర్ మేనేజ్‌మెంట్‌తో..

# అవాక్కయిన వైసీపీ!











- యువనేత రంగంలోకి దిగడంతో సభకు రాకుండా పలాయనం
- లాంఛన ప్రాయమైన ఆర్థిక కమిటీల ఎన్నిక

అమరావతి (చైతన్యరథం): శాసనసభ ఆర్థిక కమిటీల ఎన్నిక సందర్భంగా మంత్రి నారా లోకేష్ చాకచక్యం మరోమారు వైసీపీని చావుదెబ్బ తీసింది. మూడు కీలక కమిటీల చైర్మన్ పదవులకు కూటమి అభ్యర్థుల ఎన్నిక లాంఛనప్రాయమైంది. ఈ కమిటీల్లో సభ్యత్వానికి తగిన బలం లేదని తెలిసినా వైసీపీ తరపున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో సహా ముగ్గురిని పోటీకి నిలిపారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. తగినంత బలం లేకపోయినా జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలుసుకున్న మంత్రి లోకేష్ రంగంలోకి దిగారు. శుక్రవారం ఉదయమే అసెంబ్లీలోని తన ఛాంబర్‌కు చేరుకుని చీఫ్ విప్, విప్‌లతో సమావేశమయ్యారు. 164మంది కూటమి శాసనసభ్యులు ఎవరు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించి, ఓట్లు వేయించే బాధ్యతను విప్‌లకు అప్పగించారు. మంత్రి లోకేష్ చేస్తున్న ఫ్లోర్ మేనేజ్‌మెంట్ తెలుసుకున్న వైసీపీ పోటీదారులు అవాక్కయ్యారు. ఎలాగూ ఓటమి తప్పదని తెలిసిపోవడంతో ఎన్నికలను బహిష్కరించి పలాయనం చిత్తగించారు. మంత్రి లోకేష్ మాత్రం ఈ ఎన్నికను సీరియస్‌గానే తీసుకుని చివరి సభ్యుడు ఓటువేసే వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. దీంతో మూడు ఆర్థిక కమిటీలకు కూటమి అభ్యర్థుల ఎన్నిక లాంఛనప్రాయమైంది. పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ చైర్మన్ గా పులవర్తి ఆంజనేయులు (జనసేన, భీమవరం), అంచనాల కమిటీ చైర్మన్‌గా వేగుళ్ల జోగేశ్వరరావు (టీడీపీ, మండపేట), పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్‌గా కూన రవికుమార్ (టీడీపీ, ఆముదాలవలస) ఎన్నికయ్యారు. ఆర్థిక కమిటీల ఎన్నికల సందర్భంగా మంత్రి లోకేష్ చూపిన చొరవను ప్రత్యక్షంగా చూసిన సీనియర్ శాసనసభ్యులు ఫ్లోర్ మేనేజ్‌మెంట్‌లో మంత్రి లోకేష్ తన తండ్రిని తలపించారని కొనియాడారు. ప్రతిపక్షనేతగా చంద్రబాబు గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచుమర్తి అనురాధను పోటీకి నిలిపిన సమయంలో ఇదేతరహా ఫ్లోర్ మేనేజ్‌మెంట్ ను ఆయన అమలు చేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. తండ్రికి తగిన తనయుడని సీనియర్లు చమత్కరిస్తున్నారు.









# లోకాయుక్త స్ఫూర్తిని కొనసాగిస్తాం

**- మండలిలో లోకాయుక్త సవరణ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): ప్రతిపక్ష నేత లేకపోయినా లోకాయుక్త స్ఫూర్తిని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మండలిలో శుక్రవారం లోకాయుక్త సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2024 ఎన్నికల తర్వాత గతంలో ఎన్నడూ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. శాసనసభలో ప్రతిపక్ష నేత లేని నేపథ్యంలో లోకాయుక్త మెంబర్స్ సెలెక్షన్ కమిటీ కూర్పు విషయమై ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సవరణ బిల్లు ప్రవేశపెట్టామని తెలిపారు. లోకాయుక్త ఎంపిక కమిటీలో గతంలో ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, శాసనసభ స్పీకర్, హోంమంత్రి లేదా ఏదైనా శాఖ మంత్రి, ప్రతిపక్ష నేత, మండలి ఛైర్మన్ సభ్యులుగా ఉండేవారన్నారు. ప్రస్తుతం శాసనసభలో ప్రతిపక్ష నేత లేకపోవడంతో మిగిలిన నలుగురు సభ్యులతో లోకాయుక్త కమిటీ ఉంటుందని తెలిపారు. ఛైర్మన్ నియామకానికి సంబంధించి ఈ బిల్లు



ప్రవేశపెట్టాం. సాధారణంగా లోకాయుక్తకు హైకోర్టు రిటైర్డ్ సీజే గానీ, రిటైర్డ్ జడ్జి గానీ ఛైర్మన్‌గా ఉంటారు. ఉప లోకాయుక్తకు వచ్చేసరికి డిస్ట్రిక్ట్ రిటైర్డ్ జడ్జి ఛైర్మన్‌గా ఉంటారన్నారు. మండలి సభ్యుడు కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత లేని కారణంగా ఆయనను మినహాయిస్తూ లోకాయుక్త ఎంపిక కమిటీలో ప్రతిపక్ష సభ్యుడిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. సవరణ బిల్లులో ప్రతిపక్ష నేత లేని సమయంలో అని మాత్రమే ఉంది. ప్రతిపక్ష నేతను మేం తీసివేయలేదు. మనం అందరం ప్రజాస్వామ్యంలో భాగస్వాములే. మనం ఎక్కడ కూర్చోవాలనేది ప్రజలు నిర్ణయిస్తారు. గతంలో మేం ప్రతిపక్షంలో కూర్చొన్నాం. ప్రజల నిర్ణయం మేరకు ఇప్పుడు అధికారం చేపట్టాం. మాపై పవిత్ర బాధ్యత ఉంది. లోకాయుక్త స్ఫూర్తిని మేం ముందుకు తీసుకెళ్తాం. ఆ బాధ్యత మాది. పీఏసీ ఎన్నికలకు వైసీపీ నేతలు నామినేషన్ వేశారు. ఎన్నికల్లో గెలిస్తే ఎవరు ఛైర్మన్, సభ్యులు అనేది స్పీకర్, మండలి ఛైర్మన్ నిర్ణయిస్తారు. నామినేషన్ వేసిన వైసీపీ ఓటింగ్‌కు మాత్రం గైర్హాజరైంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అసెంబ్లీకి రాని పరిస్థితి. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

## తప్పు చేసిన వారిని వదిలేది లేదు

**- మంత్రి లోకేష్ స్పష్టీకరణ**

అమరావతి (చైతన్యరథం): గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్ని పోలీసులు అక్రమ కేసులతో ఎంతగా వేధించినా కార్యకర్తలు ధైర్యంగా.. బలంగా నిలబడ్డారని మంత్రి నారా లోకేష్ అన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో పెట్టిన అసభ్య పోస్టులపై ఇప్పుడు పోలీసులు చిన్న నోటీసులు ఇస్తున్నా ఆ పార్టీ నేతలు రాజకీయ సన్యాసం అంటున్నారని ఎద్దేవా చేశారు. శుక్రవారం మంత్రి అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. ఆనాడు తెలుగుదేశం శ్రేణులు తప్పుచేయలేదు కాబట్టే అక్రమ కేసుల్ని ధైర్యంగా ఎదుర్కొంటూ పోరాటం చేశారన్నారు. వైసీపీ శ్రేణులు తప్పు చేసి అడ్డంగా దొరికారు కాబట్టే క్షమాపణలు, రాజకీయ సన్యాసాలు అంటున్నారని.. ప్రభుత్వం కూడా తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదలబోదని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినవారిపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు.



అనంతరం పలువురు ఎమ్మెల్యేలతో మంత్రి లోకేష్ చర్చించారు. జాగ్రత్తగా పని చేయాలనే గురుతర బాధ్యతలను ఇస్తూ అత్యధిక మెజారిటీతో ప్రజలు మనల్ని గెలిపించారన్నారు. ఎమ్మెల్యేల వినతులపై లోకేష్ స్వయంగా స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు తనకు ఇచ్చిన వినతుల్లో ఎన్ని పరిష్కారమయ్యాయి. కాకపోతే అందుకు గల కారణాలు వివరిస్తూ స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇస్తే వారు సమాధానం ఇస్తున్న విధానాన్ని ఇక్కడా అమలు చేస్తున్నామని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఈ విధానాన్ని మరింత పటిష్టం చేస్తామన్నారు.

## జగన్ రాష్ట్రం పరువు తీశారు!

(6వ పేజీ తరువాయి)

అక్కడి సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ కమిషన్(ఎస్ఈసీ) అంటే స్టాక్ మార్కెట్‌ను నియంత్రించే సంస్థ దర్యాప్తు చేసింది. అమెరికా దర్యాప్తు ఏజెన్సీలు ఆషామాషీగా ఆరోపణలు చేయవు. పక్కాగా ఆధారాలు ఉంటేనే కేసులు పెడతాయి.. ఆ సంస్థలు భారత్‌కు జవాబుదారీ కాదు. ఇక్కడ జరిగే అవినీతితో వారికి సంబంధం లేదు. అదానీ నుంచి జగన్ రెడ్డి వసూలు చేసిన రూ. 1750 కోట్లు ఎక్కడి నుచి ఎక్కడికి వెళ్లాయో కూడా అమెరికా దర్యాప్తు సంస్థలకు తెలుసు. విచారణలో అన్నీ కోర్టు ముందు పెడతాయి.

అయితే తమ చట్టాలను పాటిస్తామని, అత్యున్నతమైన విలువల్ని పాటిస్తామని, అమెరికా కోర్టులో నమోదైన కేసును తిరస్కరిస్తున్నామని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అదానీ గ్రూప్ ప్రకటించింది. సెకీ పేరుతో విద్యుత్ ఒప్పందాలను ఆదానీ సంస్థతో చేసుకుని పాతికేళ్ల పాటు ఏపీ ప్రజల్ని దోపిడీ చేసుకునే చాన్స్ ఇచ్చినందుకు రూ.1750 కోట్ల లంచాలను జగన్ రెడ్డి తీసుకున్నారని అమెరికా కోర్టు నిర్ధారించింది. ఈ ఒప్పందాలు చూపించే అమెరికా నుంచి పెట్టుబడులు పట్టుకొచ్చారు.

అమెరికా దర్యాప్తు సంస్థలు అదానీపై తమ దేశంలో కేసు పెట్టాయి. నిందితులుగా గౌతమ్ అదానీ, సాగర్ అదానీలతో పాటు మరో ఆరుగురిని పేర్కొన్నారు. న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ కోర్టులో కేసు నమోదయింది. 2021-2024 మధ్య జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో భారీ అవినీతి జరిగిందని తేల్చారు. ఇండియన్ ఎనర్జీ కార్పొరేషన్, దాని అనుబంధ కంపెనీల పాత్ర ఉందని, సోలార్ ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతి కోసం భారీ ఎత్తున లంచాలు ఇచ్చారని ఆధారాలు లభించడంతో కేసు పెట్టారు.

ఇండియాలో జరిగిన అవినీతి అమెరికా కోర్టులో కేసులు పెట్టవు. కానీ ఇక్కడ అవినీతి చేసింది న్యూయార్క్ స్టాక్ ఎక్స్చేంజీలో లిస్టయిన కంపెనీ కావటం, అమెరికా సంస్థల నుండీ పెట్టుబడులు సేకరించటంతో ఎఫ్‌సీపీఏ ప్రకారం కేసులు నమోదయ్యాయి. భారత్‌లోని ఐదు రాష్ట్రాల్లో ఒప్పందాల కోసం అదానీ కంపెనీలు మొత్తం రూ.2029 కోట్ల మేర లంచాలు ఇస్తే.. అందులో జగన్ రెడ్డి వాటానే రూ.1750 కోట్లు కావటం గమనార్హం.

## 50 లక్షల మైలురాయికి దీపం 2 లబ్ధిదారులు

- మూడువారాల్లోనే రికార్డు స్థాయిలో నమోదు
- రాష్ట్రంలో విజయవంతంగా పథకం అమలు
- అర్హులైన ప్రతిఒక్కరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు
- వైసీపీ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ(చైతన్యరథం): కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దీపం-2 పథకం కింద లబ్ధిపొందిన వారి సంఖ్య మూడువారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరుకోవడం గర్వ కారణమని పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం విజయవాడ కృష్ణలంకలోని కొత్త మిషన్ రోడ్డు ప్రాంతంలో జరిగిన దీపం-2 ప్రత్యేక కార్యక్రమం లో ఆయన పాల్గొని లబ్ధిదారు ఎం.కోటేశ్వరమ్మ, కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. మంత్రితో పాటు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, పౌరసరఫరాల కార్పొ రేషన్ వీసీ, ఎండీ జి.వీరపాండ్యన్, జిల్లా



ఇన్‌చార్జ్ కలెక్టర్ నిధి మీనా, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య తదితరులు పాల్గొన్నారు. ముందుగా మంత్రి గ్యాస్ స్టవ్‌పై టీ కాచి రుచి చూశారు. ఈ సందర్భంగా ఉచిత గ్యాస్ పొందిన కోటేశ్వరమ్మ మాట్లాడుతూ తమ లాంటి కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తే ఒక్కో కుటుం బానికి ఏడాదికి రూ.2,476.50 ప్రయోజనం లభిస్తుందని తెలిపారు. ఇలాంటి సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల పిల్లలను బాగా చదివించు కోగలుగుతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ దీపావళి పండుగ రోజు ప్రతి మహిళ కళ్లలో ఆనందం నింపేందుకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే దీపం-2 పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారని తెలిపారు. 1999లో దేశంలోనే మొదటిసారిగా మహిళల ఆరోగ్య భద్రత గురించి ఆలోచించి కట్టెల పొయ్యి పొగతో అనారోగ్య సమస్యలు వస్తాయనే ఉద్దేశంతో దీపం పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారని వివరించారు. ప్రతిపక్షాలు, జగన్‌రెడ్డి కావాలనే పథకంపై దుష్ప్రచారం చేస్తున్నారని, గ్యాస్ కనెక్షన్ల సంఖ్యపై కూడా అవగాహన లేకుండా కోటి 85లక్షలు అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మూడు గ్యాస్ కంపెనీలు అందించిన సమా చారం మేరకు రాష్ట్రంలో 1,55,00,200 గ్యాస్‌కనెక్షన్లు ఉన్నాయని వివరించారు. ఇంత పెద్ద కార్యక్రమానికి సంబంధించి ఇప్పటివరకు కేవలం 521 ఫిర్యాదులు మాత్రమే అందడం కార్యక్రమం అమల్లో పారదర్శకత, నిజాయితీకి నిదర్శ నమని పేర్కొన్నారు. మరింత మెరుగైన సేవలందించే విధంగా స్థానిక గ్యాస్ కంపెనీలు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళుతున్నామని తెలిపారు.

### అత్యంత పారదర్శకంగా పథకం అమలు: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

కట్టెల పొయ్యితో వంట చేస్తూ మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి నాడు సీఎంగా ఉన్న చంద్రబాబు దీపం పథకాన్ని తీసుకొచ్చారు. ఇప్పుడు దీపం -2 పథకం ద్వారా 21 రోజుల్లోనే 50 లక్షల మందికి లబ్ధి చేకూరడం సంతోషంగా ఉంది. అతి తక్కువ ఫిర్యాదులు నమోదు కావడం ఈ పథకం అమలు పారదర్శకతకు నిదర్శనం.



## ఘనంగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జన్మదిన వేడుకలు

**- టీడీపీ కేంద్ర కార్యాలయంలో దుస్తుల పంపిణీ**

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వర్ల రామయ్య**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా నిర్వహిం చారు. సిబ్బందికి ఎన్టీఆర్ విగ్రహం వద్ద దుస్తులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద,బలహీన వర్గాలకు సాయంచేయాలనే మంచిఆలోచనతోనే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. నెల్లూరు జిల్లాలో 10 సీట్లలో టీడీపీ గెలుపు కైవసం చేసుకుందంటే అందులో ప్రధాన పాత్ర వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డి కుటుంబానిదేన్నారు. నిస్వార్థంగా తమ సంపాదనలో పేదలకు సాయం చేసే కుటుంబం వేమిరెడ్డి కుటుంబమని ప్రశంసించారు. ఇటువంటి వ్యక్తులు అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వేగూరి సుబ్బానాయుడు, గుత్తికొండ వెంకయ్య, చింతలమూడి పెంచ లయ్య ఇనమగుడు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.







## హస్తకళలు, చేనేతకు

# పూర్వ వైభవం








- త్వరలో విదేశాల్లోనూ ఎగ్జిబిషన్ల ఏర్పాటుకు చర్యలు
- మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి
- మరుగున పడిన కళలకు జీవం పోస్తున్నాం
- రాష్ట్ర చేనేత, బీసీ సంక్షేమ శాఖల మంత్రి సవిత

అమరావతి (చైతన్యరథం): హస్తకళలు, కళాకారులకు పూర్వ వైభవం తెచ్చేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని.. త్వరలో విదేశాల్లోనూ ఎగ్జిబిషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర చేనేత, బీసీ సంక్షేమ శాఖల మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం విజయవాడ, పటమటలోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో లేపాక్షి గాంధీ శిల్ప బజార్‌ను మంత్రి సవిత, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్, ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీ హెచ్‌డీసీ) లిమిటెడ్ వీసీ, ఎండీ ఎం.విశ్వ, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, టీడీపీ నాయకురాలు తిరునగరి జ్యోత్స్న, తదితరులతో కలిసి ప్రారంభించారు. డిసెంబర్ 1వరకు జరిగే ఈ ఎగ్జిబిషన్‌లో దాదాపు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు 100 స్టాళ్లను ఏర్పాటు చేశారు. కళానైపుణ్యంతో తయారుచేసిన వస్తువులను ప్రదర్శన, అమ్మకాలకు అందుబాటులో ఉంచగా.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి సవిత తిలకించారు. ఎంబ్రాయిడరీ, గ్రాస్ లీఫ్, ఇమిటేషన్ జువెలరీ, కార్పెట్స్, లెదర్ ఆర్టికల్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, టై అండ్ డై చీరలు, ఉడ్ కార్వింగ్, లేస్ బ్యాగులు, డ్రెస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు, తదితరాలతో ఏర్పాటు చేసిన స్టాళ్ల ఏర్పాటుదారులతో ముచ్చటించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం మేరకు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎన్‌డీయే ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని, మరుగునపడిన కళలకు జీవం పోస్తోందని పేర్కొన్నారు. హస్తకళలను, చేనేతను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. చేయిచేయి కలిపి స్వర్ణాంధ్ర- 2047 సాధనకు కలిసికట్టుగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ఐదు నెలల కాలంలోనే మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో మూడు ప్రదర్శనలను ఏర్పాటు చేశామని, రాష్ట్రంలో లేపాక్షి, ఆప్కో, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని వివరించారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టులో త్వరలో లేపాక్షి ఎంపోరియంను ఏర్పాటు చేస్తామని.. అదే విధంగా తిరుపతి, విశాఖ తదితర ప్రాంతాల్లోని ఎంపోరియంలను ఆధునికీకరిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని.. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చేయూతనిచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కో ఎండీ ఆర్.పవనమూర్తి, చేనేత, జౌళి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# కేసులు మాఫీ చేస్తామని రూ.38 లక్షలు దండుకున్నారు

- మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అనుచరుల నిర్వాకం
- డబ్బులు అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారు
- ప్రజావినతుల కార్యక్రమంలో మహిళల ఫిర్యాదు





మంగళగిరి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి అనుచరులు నాగేశ్వరరావు, కృష్ణలు కేసులు మాఫీ చేయిస్తామని చెప్పి గతంలో రెండువిడతలుగా రూ.6లక్షలు ఒకసారి, రూ.32 లక్షలు మరోసారి తీసుకుని తమను మోసం చేశారని తిరుపతి పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఆ డబ్బులు వెల్లంపల్లికి చేరాయని.. తమను తిరుపతిలో ఉంటే చంపుతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రక్షణ కల్పించి తమకు న్యాయం చేయాలని.. తమపై అక్రమంగా పెడుతున్న కేసులను పరిశీలించి తొలగించాలని మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావులకు వినతిపత్రం అందజేశారు. లేదంటే తమకు చావే శరణ్యమని వాపోయారు.

– అనకాపల్లి జిల్లా యలమంచిలి మున్సిపాలిటీ 13వ వార్డు భవనం వీధి రోడ్డులో ఏళ్ల క్రితం ఇళ్లు నిర్మించుకుని ఉంటున్న తమపై అప్పటి వైసీపీ ఎమ్మెల్యే రమణమూర్తి రాజు కక్ష గట్టి దేవాదాయశాఖ భూమి దారికి అడ్డంగా గోడ నిర్మించారని మొగలపల్లి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తంచేశాడు.దాంతో తమ వ్యాపారాలు నిలిచిపోయి నష్టపోతున్నామని.. దారికి అడ్డంగా కట్టిన గోడను తొలగించి మార్గం సుగమం చేసి తమ వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశాడు.

– గత వైసీపీ ప్రభుత్వంలో తమ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అక్రమంగా తమపై కేసులు పెట్టించడంతో ఇబ్బందులు పడుతున్నామని అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం అప్పన్నపాలెం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకునే వారు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఎంతో ఇబ్బందిగా ఉందని, అక్రమ కేసులను తొలగించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

– గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ మాదిగ కులస్తులకు ఇవ్వాల్సిన ఇళ్ల స్థలాలను వైసీపీ నాయకులు వారి బినామీల పేరు పెట్టుకుని కొట్టేశారని పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం మందాది గ్రామానికి చెందిన వంకాయలపాటి యోహాను ఫిర్యాదు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన పట్టాలను రద్దు చేసి నిజమైన పేదలకు మేలు చేయాలని కోరారు.

– తనకు పదాల్సిన పంట నష్టపరిహారం మరొకరికి ఖాతాలో వేశారని.. అధికారులను అడిగితే సమాధానం చెప్పకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం పటెంపాడు గ్రామానికి చెందిన కిలారు సూర్య పవన్‌కుమార్ ఫిర్యాదు చేశారు. తనకు రావాల్సిన పంట నష్టపరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు.

– తన భర్త టీడీపీలో తిరగడంతో ఆయన పేరుపై ఉన్న పొలాన్ని వైసీపీ నేతలు, అధికారులు కుమ్మక్కై మరో మహిళ పేరు మీద ఆన్‌లైన్ చేశారని ఏలూరు జిల్లా టి.నర్సా పురం మండలం ఏపిగుంట గ్రామానికి చెందిన కోరుకొండ రాజారమణి ఫిర్యాదు చేసిం ది. దానిని రద్దు చేసి తమ భూమిని తమకు ఆన్‌లైన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

– ఏలూరుజిల్లా టి.నరసాపురం మండలం ఎపిగుంట గ్రామంలో ప్రభుత్వ భూమికి అక్రమంగా పట్టా పొంది పలువురు బీసీ, ఓసీలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేధిస్తున్న చవ్వా సూర్యకృష్ణవేణి, గుంటూరు జిల్లాకు చెందిన యరిచర్ల వీరయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ పట్టాను రద్దుచేసి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని గ్రామానికి చెందిన పలువురు వినతిపత్రం అందజేశారు.

– అనకాపల్లిజిల్లా అచ్యుతాపురానికి చెందిన గ్రామస్తులు రామాలయానికి సంబంధించిన ఆలయ ప్రాంగణం ఆక్రమణకు గురైందని ఫిర్యాదు చేశారు. అక్రమణదారుల నుంచి భూమిని విడిపించాలని నేతలకు వినతిపత్రం ఇచ్చారు.

–గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పనుల్లోభాగంగా చేపట్టిన శ్మశానవాటిక పనులకు సంబంధించి నేటికీ బిల్లులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ప్రకాశంజిల్లా దోర్నాల మండలం చిన్నదోర్నాల గ్రామానికి చెందిన ఏదుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమ సమస్యను పరిష్కరించి బిల్లులుఅందేలా చూడాలని కోరారు.

– సర్వే నెంబర్ 208లో గత వైసీపీ ప్రభుత్వం తమ గ్రామంలో వేరే ఊరికి చెందిన వారికి ఇళ్ల స్థలాలను కేటాయించిందని ఏలూరుజిల్లా చింతలపూడి మండలం శ్రీరా మపురానికి చెందిన పలువురు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.ఇచ్చిన స్థలంలో ఎవరూ ఇళ్లు కట్టుకోలేదని..వాటిని రద్దుచేసి తమ ఊరివాసులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతిపత్రం ఇచ్చి అభ్యర్థించారు.

# కళలు, సంస్కృతికి పూర్వవైభవం తీసుకువస్తా



- చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా
- ఐటీ ప్రొఫెషనల్స్‌కు దక్కిన గౌరవంగా భావిస్తున్నా
- సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి
- విజయవాడ హరిత బెర్మ్‌పార్క్‌లో బాధ్యతల స్వీకరణ
- పాల్గొన్న మంత్రి కందుల, డిప్యూటీ స్పీకర్ రఘురామ

విజయవాడ(చైతన్యరథం): తెలుగువారి కళలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిర క్షించి పూర్వవైభవం తీసుకువస్తానని సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి అన్నారు. హరిత బెర్మ్ పార్క్‌లో శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరిం చారు. జ్యోతి ప్రజ్వలనతో మంత్రి కందుల దుర్గేష్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ ప్రొఫెషనల్స్ కూడా రాజకీయాల్లోకి వచ్చి సమాజానికి సేవ చేయ డానికి చాలామంది ఆలోచిస్తున్నారన్నారు. అలా నాకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విజనరీ నాయకుడు చంద్రబాబు ఆశయాలకు ఆకర్షితులైన వ్యక్తిగా నాకు ఈ అవకాశం రావడం చాలా సం తోషంగా ఉందన్నారు. పదవికి ప్రొఫెషనలిజమ్‌ను జోడించాల్సిన అవసరం ఉందన్నారు. వందల మంది ప్రొఫెషనల్స్ వల్ల నాకు ఈ అవకాశం వచ్చిందని.. ఇది వారందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఐటీ ఉద్యోగులు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటూ ఎక్కువ సమయం పనిచేస్తారన్నారు. ప్రొఫెషనల్స్‌కు ప్రతిరోజూ ఉద యం 8.30 గంటలకే రోజువారీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని వివరించారు. ఎక్కువ మంది ప్రొఫెషనల్స్‌ను రాజకీయాల్లోకి ఎలా తీసుకురావాలో ఆలోచిస్తామన్నారు. ఏ పనిచేసినా పూర్తి బాధ్యతతో పనిచేయమని ముఖ్యమంత్రి చెప్పిన విధంగా మన సం స్కృతి, సంప్రదాయాలను ఖచ్చితంగా పాటించి పదవికి గౌరవం తెస్తానని తెలిపారు. దేశ, విదేశాల్లో మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రమోట్ చేయాల్సిన అవసరం మన పై ఉందని, ఇందుకు సాంకేతికతను జోడించాల్సి అవసరం ఉందని ముఖ్యమంత్రి ఆలో చనలకు అనుగుణంగా అందుకోసం కష్టపడి పనిచేస్తానని వివరించారు.

## కల్చరల్ క్వీన్‌గా పేరుతెచ్చుకోవాలి

**- డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు**

ఐటీ రంగంలో రాణించి రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉన్న గౌరవంతో ఐటీ ప్రొఫెషనల్స్ సభ ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి కృషిచేసిన వ్యక్తి తేజస్వి అని రఘురామకృష్ణంరాజు ప్రశంసించారు. రాబోయే రోజుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేసి ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. నాకు కూడా మన సంస్కృతి, సంప్రదాయాలు అంటే ఎనలేని అభిమానమని, కల్చర్ క్వీన్‌గా తేజస్విని పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిం చారు.



## సాంస్కృతిక వైభవం కోసం కృషిచేయాలి

**- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

రాష్ట్రం కళలు, సంస్కృతికి పెట్టింది పేరు.. ఐటీ రంగానికి చెందిన తేజస్వి సృజ నాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్‌గా తన పదవికి సంపూర్ణ న్యాయం చేస్తారని భావిస్తున్నా..



సాంస్కృతిక వైభవం కోసం తేజస్విని, జానపద కళల కోసం గుమ్మడి గోపాలకృష్ణ ఇద్దరూ రాష్ట్రానికి సాంస్కృతిక పూర్వవైభవం తెచ్చేలా కృషిచేయాలని మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, కామినేని శ్రీనివాస్, ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ జెడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, మాల్యాద్రి, పట్టాభిరామ్, ఆనం వెంకటరమణారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివా సులురెడ్డి, ఎమ్మెల్యే కృష్ణ రంగారావు, ఎమ్మెల్సీ దువ్వాద రామారావు, నాయకులు జె.జనా ర్దన్‌రావు, బాలకోటయ్య, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర, సీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 'స్కిల్' కేసు నిగ్గుతేల్చాలి

దేశ రాజకీయాల్లో అత్యంత సీనియర్ నాయకుడు, అంతర్జాతీయంగా పేరున్న చంద్రబాబునే కుట్రలు చేసి అర్థరాత్రి అరెస్టు చేశారంటే.. ఇక సామాన్యుడి పరిస్థితేంటి? తాడూ బొంగరంలేని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా జైలుకుపంపి అహం చల్లార్చుకున్న జగన్‌రెడ్డి కుట్రకోణం నిగ్గుతేల్చి.. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి. చంద్రబాబు అక్రమ అరెస్టు విషయంలో సీఎం సలహాదారులతోపాటు కొందరు అధికారులు బరితెగించి వ్యవహరించారన్నది కాదనలేని వాస్తవం. జగన్ కళ్లలో వికృతానందం చూడటానికి సీఐడీ అధికారులు బరితెగించి వ్యహరించారు. చట్టానికి విధేయులుగా ఉండాల్సిన పోలీసులు జగన్‌రెడ్డి పాదపూజకు పోటీ పడ్డారు. చంద్రబాబు అరెస్టు కోసం ఏకకాలంలో మూడు విభాగాల్లో ఫైళ్లను మాయం చెయ్యడం వెనుక కుట్రకోణం లేకపోలేదు. ఫైళ్లు అందుబాటులో వుంటే కేసు నమోదు సాధ్యం కాదు కనుకే.. ఫైళ్లు మాయంచేసి అరెస్టుకు కుట్ర పన్నారు. ఆ కుట్ర కేసులో ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని బెదిరించి చంద్రబాబుకు వ్యతిరేకంగా కోర్టులో సాక్ష్యం చెప్పించారు. ఆ అధికారిని తాడేపల్లి ప్యాలెస్‌కు పిలిపించుకొని.. గతంలో జగన్‌ను జైలుకు పంపిన చంద్రబాబును ఇప్పుడు జైలుకు పంపాలని, జగన్‌రెడ్డిని సంతోష పెట్టడానికైనా చంద్రబాబుకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి ధనుంజయ్‌రెడ్డి బెదిరించారు. అలా, ఏ తప్పూ చేయకున్నా బాబు జైలుకెళ్లాల్సి వచ్చింది. ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను తారుమారు చేసి కుట్ర పూరితంగా రాజకీయ కక్షసాధింపుతో నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబును అరెస్ట్ చేసి 53 రోజులు జైలులో బంధించారు.

> చంద్రబాబు అక్రమ అరెస్టు విషయంలో సీఎం సలహాదారులతోపాటు కొందరు అధికారులు బరితెగించి వ్యవహరించారన్నది కాదనలేని వాస్తవం. జగన్ కళ్లలో వికృతానందం చూడటానికి సీఐడీ అధికారులు బరితెగించి వ్యవహరించారు. చట్టానికి విధేయులుగా ఉండాల్సిన పోలీసులు జగన్‌రెడ్డి పాదపూజకు పోటీ పడ్డారు. చంద్రబాబు అరెస్టు కోసం ఏకకాలంలో మూడు విభాగాల్లో ఫైళ్లను మాయం చెయ్యడం వెనుక కుట్రకోణం లేకపోలేదు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేయడానికి జగన్ ప్రభుత్వం చేయకూడనన్ని తప్పులు చేసింది. చంద్రబాబును అరెస్ట్ చేయడం అక్రమమని అనాడే న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. చంద్రబాబు అవినీతికి పాల్పడినట్టు సీఐడీ ఒక్క ఆధారం కూడా చూపలేకపోయింది. అసలు ఈ కేసే అక్రమమని, చంద్రబాబును కుట్రపూరితంగా కేసులో ఇరికించి అరెస్ట్ చేశారని మాజీ సీనియర్ ఐఏఎస్ అధికారి ఇంటర్వ్యూలో వెల్లడించారు.

సీఎం సీటులో కూర్చున్న దగ్గరనుంచి కక్షలు కార్పణ్యాలతో రగిలిపోయారు జగన్‌రెడ్డి. నైపుణ్యాభివృద్ధి సంస్థలో నిధులు దుర్వినియోగం జరిగిందంటూ 2021లో కేసు నమోదు చేసి, 2023 చివరిలో చంద్రబాబును అరెస్టు చేశారు. కానీ నిధులు విడుదల చేయడంలోనూ, ఒప్పందాలపై నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీగా వున్న, సంబంధిత శాఖ కార్యదర్శిగా సంతకాలు చేసిన ప్రేమచంద్రారెడ్డిని మాత్రం కేసులో ముద్దాయిగా చేర్చలేదు.

2021లో కేసు నమోదు చేసినప్పుడు చంద్రబాబును నిందితుడిగా చేర్చలేదు. రెండున్నరేళ్ల తర్వాత ఎవరో ఆడిటర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా డైరెక్టుగా అరెస్టు చేశారు. ఈ కేసులో నిజంగా తప్పు జరిగినా, నిధుల దుర్వినియోగం జరిగినా అందుకు ప్రథమంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ ప్రేమచంద్రారెడ్డిని బాధ్యుడిని చేయాలి. గతంలో జగన్ కంపెనీలకు నిధులు పంపిన వ్యక్తులకు మేళ్లు చేయడంలో నిబంధనలు పాటించలేదన్న కారణంగా అప్పట్లో పలువురు ఐఏఎస్ అధికారులను కూడా అరెస్టు చేశారు. కానీ ఇక్కడ అందుకు విరుద్ధంగా ఏకంగా మాజీ ముఖ్యమంత్రినే అరెస్టు చేశారు. చంద్రబాబును ప్రధాన నిందితుడుగా భావించి ఉంటే, అందుకు తగిన ఆధారాలు చూపాలి. ఆధారాలుంటే నోటీసులు ఇచ్చి పిలిపించుకొని అరెస్టు చేయాలి. అలా కాకుండా పార్టీ కార్యక్రమంలో పాల్గొనడానికి నంద్యాల వెళ్లిన చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేయాల్సిన అవసరం ఏమిటి? అసలు చంద్రబాబుపై ఏపీ సీఐడీ పెట్టిన కేసు కూడా డొల్లతనంతో కూడుకున్నది. సీఐడీ అధికారులు అత్యుత్సాహంతో చంద్రబాబుపై ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద కేసులు పెట్టారు. కానీ ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్‌ను ప్రయోగించాల్సింది అవినీతి నిరోధక శాఖ కదా? మరి ఇక్కడ సీఐడీకి ఏం పని?

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి స్కిల్ డెవలప్‌మెంట్ కేసుపై ప్రత్యేక దృష్టిపెట్టి అప్పటి అధికారుల ఇళ్లకు సీఐడీ అధికారులను పంపించి నానాయాగీ చేయించారు తప్ప ఎక్కడా స్కామ్ జరిగినట్టు నిరూపించలేకపోయారు. అయినా బలమైన ఆధారాలు లభించాయని సీఐడీ అధికారులు తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో చంద్రబాబు నంద్యాల పర్యటనలో ఉన్నప్పుడు అర్ధరాత్రి సమయంలో అప్పటి సీఐడీ డీఐజీ కొల్లి రఘురామరెడ్డి బృందం వెళ్లి హైడ్రామా మధ్య ఆయన్ను అరెస్టు చేసింది. కోర్టులో హాజరు పరిచి ఒక దొంగని తరలించినట్లు అర్ధరాత్రి రాజమండ్రి జైలుకు తరలించారు.

2019లో చంద్రబాబు దిగిపోయే సమయానికి రాష్ట్రవ్యాప్తంగా 40 ఇంజనీరింగ్ కాలేజీల్లో స్కిల్ డెవల్‌పమెంట్ సెంటర్లు ఉన్నాయి. దాదాపు 4 లక్షల మందికి శిక్షణ ఇప్పించి 60 వేలమందికి పైగా ఉద్యోగాలు కల్పించారు. తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం సైతం ఆ కేంద్రాలను కొనసాగించింది. సీఐడీ చెప్పినట్లు ప్రభుత్వం చెల్లించిన దబ్బంతా తిరిగి చంద్రబాబుకే ఇస్తే ఆ కంపెనీలు నాలుగు లక్షల మందికి శిక్షణ ఇవ్వడం, 60 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం ఎలా సాధ్యం. ప్రభుత్వం చెల్లించిన మొత్తంకంటే మూడు రెట్లు విలువైన శిక్షణా పరికరాలను ఇంజనీరింగ్ కాలేజీలకు సరఫరా చేశారు. 'స్కిల్' మొత్తం స్కామైయితే శిక్షణా పరికరాలు ఎలా ఏర్పాటు అయ్యాయి?

చంద్రబాబును ఈ కేసులో ఇరికించి అరెస్టు చేయాలన్న కుట్రతో జగన్ సర్కార్ అనేకమంది అధికారులను పిలిచి స్టేట్‌మెంట్ నమోదు చేసింది. అందులో భాగంగానే ఐపీఎస్ పీవీ రమేశ్ నుంచీ సీఐడీ 161 స్టేట్‌మెంట్ తీసుకుంది. పీవీ రమేశ్ స్టేట్‌మెంట్‌నూ సీఐడీ మార్చేసింది. సీనియర్ ఐఏఎస్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను మాయంచేసి, తమ సొంత స్టేట్‌మెంట్‌నే కోర్టులకు సమర్పించారు. తాను ఇచ్చిన స్టేట్‌మెంట్ ద్వారా చంద్రబాబును అరెస్టు చేశారన్న విషయాన్ని పీవీ రమేశ్ అనాడే ఖండించడం జరిగింది. తప్పుడు పద్ధతుల్లో స్టేట్‌మెంట్ తారుమారు చేసి ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేసేందుకు జగన్‌రెడ్డి అవలంబించిన తప్పుడు పద్ధతులను ఇప్పుడు బయటకు తీసి కుట్ర పన్నిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ కోరుతున్నారు. 2013-14లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ కార్పొరేషనుకు ఒక ఎండీని నియమించి, బడ్జెట్ కేటాయించారు.

ఆ సమయంలో సీమెన్స్ ఇండియా వాళ్లు వచ్చి ఏపీలో నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా రూ.3,000 కోట్లు పెట్టుబడులు పెడతామని చెప్పారు. సీఎస్ఆర్ నుంచి ఖర్చు చేస్తామన్నారు. నిర్వహణ ఖర్చుల కోసం మరో 10 శాతం మొత్తాన్ని బడ్జెట్ నుంచి ఖర్చు చేయాలి. ఈ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం ఉంది. గవర్నర్ ఆమోదించారు. ఫైనాన్సు బిల్లు ఆమోదం పొందాక రూ.270 కోట్లు విడుదలయ్యాయి. అన్నీ చట్టబద్దంగా నిబంధనల మేరకు జరిగితే ఇంకెక్కడ తప్పు జరిగినట్లు? గత ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా ఫైళ్లు మాయం చెయ్యడం ఎలా సాధ్యం? స్కిల్ డెవలప్మెంట్ కేసు అక్రమం కాకపోతే ఫైళ్లు మాయం చేయాల్సిన అవసరమేంటి? చంద్రబాబు ఏ తప్పు చెయ్యలేదని ఆయనకు అనుకూలంగా నిలిచే సాక్ష్యాలు ఆ మూడు శాఖల్లోని ఫైళ్లను, ఆ సాక్ష్యాలను ఒక్కసారిగా ఎలా మాయం అయ్యాయి? ఎవరు మాయం చేసారు? వంటి అనేక అంశాలపైనా విచారణ చేపట్టి.. దొంగ సాక్ష్యాలను కోర్టుల ముందుంచి చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేసిన పాపాత్ములుపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమర్థవంతమైన, నిజాయితీగల అధికారులతో విచారణ చేపట్టి చంద్రబాబు అక్రమ అరెస్టు కుట్ర కోణాన్ని నిగ్గు తేల్చాలి.

- నీరుకొండ ప్రసాద్

# పరిశ్రమ హోదాతో పర్యాటకానికి ఊతం

- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి చర్యలు
- అసెంబ్లీలో మంత్రి దుర్గేష్

అమరావతి (చైతన్యరథం): పర్యాటక రంగానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమ హెూదా కల్పించడం ఈ రంగానికి ఎంతో మేలు చేస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

పరిశ్రమ హెూదా ఇవ్వడంతో పర్యాటక రంగానికి ఊతమిచ్చినట్లయిందని తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో నూతన టూరిజం పాలసీపై మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ రంగానికి పరిశ్రమ హెూదా కల్పించిన రాష్ట్రంగా చరిత్రలో ఆంధ్రప్రదేశ్ పేరు నిలిచి పోతుందన్నారు. ప్రపంచంలోనే అద్భుత పర్యాటక ప్రదేశంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక రంగం ద్వారా ఏపీలో 20 శాతం పైబడి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఈ క్రమంలో బాధ్యతాయుతమైన పర్యాటకం, టూరిజంలో సుస్థిరమైన అభివృద్ధిని సాధించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక రంగంలో ఏపీని దేశంలో అగ్రగామిగా నిలబెట్టాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధితో పాటు స్థానిక జన సమూహాలను బలోపేతం చేయాలన్న దార్శనికతతో ఈ టూరిజం పాలసీని రూపొందించామని వివరించారు. దేశానికి విదేశీ పర్యాటకులు అత్యధికంగా వచ్చే టాప్ 10 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ఒకటిగా నిలపాలని భావిస్తున్నామని తెలిపారు. పర్యాటకులు కనీసం ఐదు రోజులు ఉండే విధంగా టూరిజం సర్క్యూట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు.

రాష్ట్రంలో టూరిజం హెూటళ్లలో ప్రస్తుతం 3,500 రూములు ఉన్నాయని చెబుతూ, వాటి సంఖ్యను 10 వేలకు పెంచాలని యోచిస్తున్నామన్నారు. పర్యాటక రంగంలో పీపీపీ విధానంలో రూ.25,000 కోట్ల పెట్టుబడులు సాధించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఒకే తరహా పర్యాటకాభివృద్ధి కాకుండా అడ్వెంచర్, ఎకో, విలేజ్, వెల్‌నెస్, అగ్రి టూరిజం తరహాలో పర్యాటక విధానాలు నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు.



డెస్టినేషన్ అండ్ డైవర్సిఫికేషన్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో ఏడు యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అమరావతి - నాగార్జున కొండ, విశాఖపట్నం- తొట్లకొండ ప్రాంతాల్లో బుద్దిస్ట్ సర్క్యూట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయమన్నారు.

అలాగే ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు, తదితర ఆలయాలను కలిపేలా 10 సర్క్యూట్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇక కోస్టల్ టూరిజం సర్క్యూట్‌లో భాగంగా వైజాగ్, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, మచిలీపట్నంలలో ఐదు బీచ్ సర్క్యూట్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రివర్ టూరిజం సర్క్యూట్‌తోపాటు 2 క్రూయిజ్ టూరిజం సర్క్యూట్‌ల అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. శ్రీకాకుళం- విశాఖపట్నం, తూర్పు గోదావరి- గుంటూరు, కర్నూలు- నెల్లూరులలో ఎకో టూరిజం సర్క్యూట్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ రంగంలో సైతం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తామన్నారు. పర్యాటకానికి సంబంధించిన ప్రాజెక్టులు ఆరు కేటగిరీలుగా విభజన చేస్తున్నామన్నారు. పర్యాటక ప్రాజెక్టుల్లో భద్రతా చర్యలు, ప్రమాణాలు దృష్టిలో పెట్టుకొని వృద్ధి చేస్తామని చెప్పారు. ఆపరేటింగ్ గైడ్ లైన్స్ త్వరలోనే విడుదల చేస్తామన్నారు.

చైతన్యరథం

# పలాస కిడ్నీ ఆసుపత్రి పనితీరు మెరుగుపరుస్తాం

- త్వరలో సమీక్షించి లోపాలను సరిదిద్దుతాం
- గత ప్రభుత్వ నిర్వాకంతో కుంటుపడ్డ పనితీరు
- 75 శాతం మేర డాక్టర్ల కొరత
- ఉద్దానం కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు
- శాసనసభలో మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతంలో తీవ్ర కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్స అందించేందుకు నిర్మించిన పలాస సూపర్ స్పెషాలిటీ కిడ్నీ ఆసుపత్రి పనితీరును మెరుగుపరుస్తామని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. అసెంబ్లీలో శుక్రవారం సభ్యులు గౌతు శిరీష, కూన రవికుమార్, తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. జగన్మోహన్ రెడ్డి నిర్వాకం వల్ల 75 శాతం మేర డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నందున ఆశించిన స్థాయిలో ఈ కేంద్రం పనిచేయటం లేదని తెలిపారు. త్వరలో ఉద్దానంలో పర్యటించి ఆసుపత్రి పనితీరును సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

### సిబ్బంది కొరత

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సరిపడా డాక్టర్లు, నెఫ్రాలజిస్టులు, సిబ్బందిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నియమించలేదని, ఐదేళ్ల కాలంలో దీని పట్ల ఏమాత్రం శ్రద్ధపెట్టలేదని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. ఉద్దానంలో కిడ్నీ సమస్య ఆందోళన కరమైన విషయమని, దీర్ఘకాలిక సమస్య అని మంత్రి అన్నారు. కిడ్నీ సమస్యలతో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ సమస్యపై గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో జార్జియా ఇన్‌స్టిట్యూట్‌తో ఒప్పందాన్ని(ఎంఓయూ) కుదుర్చుకోవడం ద్వారా ఇక్కడ పరిశోధనా కేంద్రాన్ని నిర్మించాలని అప్పట్లో నిర్ణయించారన్నారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ పోరాటంతో దీనిపై జగన్మోహన్ రెడ్డి దృష్టి సారించారన్నారు. స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో 2019 డిసెంబరులో ఆర్భాటంగా జగన్మోహన్‌రెడ్డి అక్కడ కిడ్నీ పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించారే తప్ప సరిపడా వైద్య నిపుణుల్ని, సిబ్బందిని నియమించలేదన్నారు. ఆరుగురు నెఫ్రాలజిస్టులకు గాను కేవలం ఒక్కరే అక్కడున్నారని, యూరాలజీలో ఆరుగురు అవసరం ఉండగా, నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అనిస్తీషియా విభాగంలో 8 మందికి ఆరుగురు, రేడియాలజిస్టులు నలుగురు ఉండాల్సి ఉండగా ఒక్కరు కూడా లేరన్నారు. అన్ని విభాగాల్లోనూ మొత్తం 61 మంది కావాల్సి ఉండగా, కేవలం 17 మంది మాత్రమే ఉన్నారని, 44 పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి వివరించారు. 75 శాతం మేర పోస్టుల్ని భర్తీ చేయకపోవటంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా దీనిపై జగన్మోహన్ రెడ్డి దృష్టి సారించలేదన్నారు.

### ఆముదాలవలసలో డయాలసిస్ కేంద్రం

అక్కడి నీటిలో భార లోహాలు(హెవీ మెటల్స్), సిలికా, పురుగు మందుల అవశేషాలు, తదితర సమస్యలున్నట్లు నిపుణుల బృందం గుర్తించిందన్నారు. ప్రధానంగా జన్యుపర సమస్యలున్నట్లు కూడా గుర్తించారని మంత్రి వివరించారు. ఇక్కడి ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉందని, సురక్షితమైన నీరు వాడాలని మంత్రి తెలిపారు. అక్కడున్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అధికారులతో మాట్లాడి అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బయటినుండి వచ్చి అక్కడ పనిచేసేందుకు స్పెషలిస్టులు సుముఖంగా ఉండకపోవచ్చని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రోత్సాహకాలు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. స్పెషలిస్టుల టీచింగ్ అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవాలని సభ్యులు అడిగారని, ఇప్పటికే ఇది శ్రీకాకుళం మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్నందున కచ్చితంగా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ప్రధాన మంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద 53, ఎన్టీఆర్ వైద్య సేవ కింద 217 డయాలసిస్ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. అమదాలవలసలో కూడా డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఉద్దానం కిడ్నీ సమస్యపై పూర్తి స్థాయిలో సర్వే చేయించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ సభకు తెలిపారు. జన్యుపరమైన అధ్యయనం, పరిశోధనల కోసం అమెరికాలోని హార్వర్డ్ యూనివర్శిటీతో ఒప్పందాన్ని (ఎంఓయూ) కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. డయాలసిస్ రోగులకు ఇప్పటికే ప్రభుత్వం రూ. 10,000 పెన్షన్ ఇస్తోందని, మందుల వాడకానికి కూడా రూ.5,000 ఇస్తే బాగుంటుందని సభ్యులు చేసిన సూచనను పరిగణలోకి తీసుకుని, ఆర్థిక శాఖతో సంప్రదించాక దీనిపై తగిన నిర్ణయాన్ని తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# ముగిసిన బడ్జెట్ సమావేశాలు

## - అసెంబ్లీ నిరవధిక వాయిదా




అమరావతి (చైతన్యరథం): ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. శుక్రవారం విజన్ డాక్యుమెంట్-2047పై చర్చ అనంతరం అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడింది. అసెంబ్లీని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సమావేశాలు మొత్తం 10 రోజులు జరిగాయన్నారు. ఇంకా వివరించాలంటే... 59 గంటల 55 నిముషాలు సమావేశం జరిగాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో 21 బిల్లులు ప్రవేశపెట్టి.. ఆమోదించినట్లు వివరించారు. ఈ సభలో సభ్యులు అడిగిన 75 ప్రశ్నలకు.. మంత్రులు సమాధానం ఇచ్చారన్నారు. అలాగే సీఎం చంద్రబాబు నాయుడితోపాటు మంత్రులు ఎనిమిది ప్రకటనలు చేశారని చెప్పారు. సభలో వివిధ అంశాలపై 120 మంది సభ్యులు ప్రసంగించారని పేర్కొన్నారు. ఈ సభలో రెండు లఘు చర్చలతో పాటు, మూడు ప్రభుత్వ తీర్మానాలను ఆమోదించారని గుర్తు చేశారు. ఇక ఈ సమావేశాల్లోనే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరిగిందన్నారు. అదే విధంగా మూడు కమిటీలకు ఎన్నిక సైతం జరిగిందని పేర్కొన్నారు.

### పీఏసీ కమిటీ సభ్యులుగా..

ఈ సందర్భంగా వివిధ కమిటీలలో ఎన్నికైన సభ్యుల పేర్లను ఈ సందర్భంగా స్పీకర్ ప్రకటించారు. పీఏసీ కమిటీ విజేతలుగా.. నక్కా ఆనందబాబు, అరిమిల్లి రాధాకృష్ణ, ముత్తుముల అశోక్ రెడ్డి, బూర్ల రామాంజనేయులు, బీ జయనాగేశ్వరరెడ్డి, కోళ్ల లలిత కుమారి, శ్రీరాం తాతయ్య, పులపర్తి రామాంజనేయులు, విష్ణుకుమార్ రాజు ఎంపికయ్యారు.

### అంచనాల కమిటీకి..

అంచనాల కమిటీకి వేగుళ్ల జోగేశ్వరరావు, భూమా అఖిల ప్రియ, బండారు సత్యానందరావు, వాల్మీకి పార్థసారథి, ఏలూరి సాంబశివరావు, నిమ్మక జయకృష్ణ, కందుల నారాయణ రెడ్డి, పాశిం సునీల్ కుమార్, మద్దిపాటి వెంకటరాజు.. ప్రభుత్వ రంగ సంస్థల కమిటీకి అయితాబత్తుల ఆనందరావు, వదికుదిటి ఈశ్వరరావు, గిద్ది సత్యనారాయణ, గౌతు శిరీష, కూన రవికుమార్, వర్ల కుమార్ రాజా, తెనాలి శ్రావణ్ కుమార్, వసంత కృష్ణ ప్రసాద్, ఆర్‌వీఎస్‌కేకే రంగారావు ఎంపికయ్యారు.

### మండలిలో..

ఇప్పటికే శాసనసభలో ఆమోదం పొందిన 8 కీలక బిల్లులకు శుక్రవారం శాసనమండలి ఆమోదం తెలిపింది. విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని కేంద్ర పౌరవిమానయాన శాఖను కోరుతూ మండలి తీర్మానం చేసింది. కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన అనంతరం శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది.

న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం..

# భగ్గుమన్న న్యాయవాదులు

## - నిందితుల బెయిల్‌కు పిటిషన్ వేయరాదని నిర్ణయం




విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నంలో న్యాయ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారంపై న్యాయవాదులు భగ్గుమన్నారు. శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బెవర సత్యనారాయణ ఆధ్వర్యంలో కోర్టు గేటు ఎదుట న్యాయవాదులు భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. న్యాయ విద్యార్థినిపై జరిగిన అత్యాచారాన్ని న్యాయవాదులు ముక్తకంఠంతో ఖండించారు. ముద్దాయిలకు బెయిల్ కోసం న్యాయవాదులెవరూ పిటిషన్ వేయకూడదని నిర్ణయించారు. ఈ సందర్భంగా బెవర సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం ఘటన దురదృష్టకరమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం , పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనల్లో బాధితులకు న్యాయవాదులు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. న్యాయ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారంపై పారదర్శకంగా విచారణ జరిపించి బాధితురాలికి పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టరాదన్నారు. ముద్దాయిలు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనన్నారు. బార్ అసోసియేషన్ తరపున బాధితురాలి కుటుంబానికి న్యాయపరమైన సాయం అందిస్తామన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్లు జె. పృథ్వీరాజ్, పలకా శ్రీరామమూర్తి, రామాంజనేయులు, డి. పద్మారాణి, బి లక్ష్మీ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా సంస్కృతి, వైభవ పరిరక్షణకు కృషి అభినందనీయం

## - దోహాలో 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు నిర్వహణపై మంత్రి దుర్గేష్ ప్రశంసలు

అమరావతి (చైతన్యరథం): ఈ నెల 22, 23 తేదీల్లో ఖతార్ దేశ రాజధాని దోహాలో జరుగుతున్న 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు హాజరైన తెలుగువారికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరపున రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, ఖతార్‌లోని ఆంధ్ర కళావేదిక సంస్థలు సంయుక్తంగా సదస్సు నిర్వహించటం హర్షణీయమన్నారు. విదేశాల్లో ఉంటూ తెలుగు భాష మీద మక్కువతో తెలుగు భాషా సంస్కృతిని, వైభవాన్ని కాపాడాలన్న ఆలోచనతో ఆయా సంస్థలు చేస్తున్న ఈ కార్యక్రమాలు అందరికీ మార్గదర్శకమని ప్రశంసించారు.



9వ పర్యాయం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వించదగ్గ అంశమని మంత్రి పేర్కొన్నారు. దేశ, విదేశాల నుండి విచ్చేసిన తెలుగువారు అందరు ఒకే వేదికపై నిలబడి తెలుగు భాషను కాపాడుకుంటాం.. తెలుగు సాంస్కృతిక వైభవాన్ని నిలబెడుతాం అంటూ చేసిన ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తుందని విశ్వసిస్తున్నానన్నారు. కార్యక్రమ నిర్వాహకులైన సదస్సు అధ్యక్షుడు వంగూరి చిట్టెన్ రాజు, భాగవతుల వెంకటప్ప, కన్వీనర్లు మంగిపూడి రాధిక, విక్రమ్ సుఖవాసి, ఇతర సభ్యులందరికీ ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు.

# లక్ష టన్నుల అరటి ఎగుమతులే లక్ష్యం

## - వ్యవసాయ, ఉద్యానవన శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్



అమరావతి (చైతన్యరథం): ఈ ఏడాది రాష్ట్రం నుంచి విదేశాలకు లక్ష టన్నుల అరటి ఎగుమతులే లక్ష్యంగా కృషి చేస్తున్నామని వ్యవసాయ, ఉద్యానవన శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా నుంచి ముంబయి పోర్టుకు వెళ్లే అరటి కంటెయినర్ల రైలును సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో ఆయన ప్రారంభించారు. లక్ష మెట్రిక్ టన్నుల అరటి ఎగుమతులే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, APMIP డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ ఏడీ హర్‌నాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మన్యం జిల్లాలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు



మన్యం (చైతన్యరథం): ఖరీఫ్‌కు సంబంధించి జిల్లాలో ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈ సంచులను ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా 21,97,230 సంచులను సమకూరుస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులు లేక రైతులు పలు అవస్థలు ఎదుర్కొన్నారు. గత సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు, అధికారులు మిల్లర్ల నుంచి సంచులను సేకరించి పీఏసీఎస్‌లకు ప్రత్యేక వాహనాల్లో తరలిస్తున్నారు. అవసర మైన గోనె సంచులను సమకూర్చే బాధ్యతను సంబంధిత మిల్లర్లకే అప్పగించారు. చిరిగిన సంచులు లేకుండా చూడాలని తహసీల్దార్లకు జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పీఏసీఎస్‌ల నుంచి రైతుసేవా కేంద్రాలకు సంచులను తరలించే బాధ్యతను వీఆర్వోలకు అప్పగించారు. ధాన్యం కొనుగోలుకు సంబం ధించి 183 కేంద్రాలను ఏర్పాటు చేసి తాత్కాలిక సిబ్బందిని ఇప్పటికే నియమించారు. వీరికి అవ సరమైన శిక్షణ అందించారు. ధాన్యం సేకరణకు 93 మిల్లులను కూడా గుర్తించారు. రైతులకు అవసరమైన సుమారు 21,97,230 గోనె సంచులను కూడా సమకూరుస్తున్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభంకాకపోవడంతో రైతులు తమ పంటను వ్యాపారులకు విక్రయించి నష్టపోతు న్నారు. మన్యం జిల్లాలోని 15 మండలాల పరిధిలో ఈ ఏడాది సుమారు 1.66 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. 3.25 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. ప్రస్తు తం చాలాచోట్ల వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే 1121, 1244 వంటి తేలికపాటి రకాల వరిని రైతులు నూర్పు చేస్తున్నారు. అయితే, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో వారు దళారులను ఆశ్రయించా ల్సి వస్తోంది. వాస్తవానికి వరి మద్దతు ధర క్వింటాకు సాధారణ రకం రూ. 2,300, గ్రేడ్-ఏ రూ. 2,320 ఉంది. అంటే 80కేజీలకు సుమారు రూ.1,840 వరకూ రైతుకు అందాల్సి ఉంది. కానీ, వ్యాపారులు మాత్రం తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. తడి ధాన్యమని చెబుతూ తరుగుపేరిట 5 నుంచి 8కేజీల వరకూ అధికంగా కొలుస్తున్నారు. బస్తాకు రూ.1,450 నుంచి రూ.1,500వరకు ధర చెల్లిస్తున్నారు. దీంతో రైతులు వేలాది రూపాయల నష్టాన్ని వారు భరించాల్సి వస్తుంది. ఇప్పటికైనా జిల్లాలో త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

# ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయాలి

పాతపట్నం / అమరావతి (చైతన్యరథం): నియోజకవర్గంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఎత్తిపోతల పథకాలు పూర్తిచేయడంతోపాటు కొత్తగా మంజూరుచేయాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిశారు. ఈ సందర్భంగా సమస్యలను వివరించి, నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని కోరారు. రహదారుల మరమ్మతులు,నిర్మాణానికి సహకరించాలని, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని, వంశధార నిర్వాసితులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.



# గంజాయి అక్రమ రవాణాపై సమాచారం అందించాలి



విజయనగరం(చైతన్యరథం): గ్రామాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, భూ తగాదాలు, గొడవలు వివిధ రాజకీయ పార్టీల మధ్య వైరంలు, పాత నేరస్థులే అని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. గంజాయి అక్రమ రవాణాపై మహిళా సంరక్షణ పోలీసులు మండలాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు వెంటనే ఉన్నతాధి,కారులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలని మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను ప్రజలు, విద్యార్థులకు వివరించాలని ఆయన ఆదే శించారు. శుక్రవారం బూర్జవలస ఆంధ్ర పోలీస్ స్టేషన్లో, గజపతినగరం సర్కిల్ కార్యాలయంను సందర్శించి కేసులు దర్యాప్తు పురోగతి సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 43 బ్లాక్ స్పాట్స్ను గుర్తించమని ప్రమాదం జరిగేందుకు కారణాలను గుర్తించేందుకు ఇతర శాఖల అధికారులతో సంయుక్త తనిఖీలు ప్రమాదాలు నియంత్రణకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. బొబ్బిలి డీఎస్పీ శ్రీనివాసరావు, గజపతినగరం సీఐ రమణ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. విజయనగరం సబ్ జైలును శుక్రవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి టీవీ రాజేష్ కుమార్ సందర్శించారు. జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ నుఆయన తనిఖీ చేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు సకాలంలో న్యాయ సహాయం అందించడానికి జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు.

# ఫైబర్‌నెట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తాం

## • విశాఖలో పర్యటించిన ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ జీవీరెడ్డి

విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ చైర్మన్ విశాఖలో సుడిగాలి పర్యటన చేశారు. ఫైబర్ నెట్ చైర్మన్‌గా తొలిసారి విశాఖ వచ్చిన జీవిరెడ్డి ఫైబర్ నెట్ వర్క్ ఆపరేషన్స్ సెంటర్‌ని పరిశీలించారు. ఆంధ్ర యూనివర్సిటీలోని ఏపీ ఫైబర్ నెట్ కార్యాలయాన్ని పరిశీలించి... ఫైబర్ నెట్ ఉద్యోగులతో కాసేపు ముచ్చటించారు. ఏపీ ఫైబర్‌నెట్‌లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఏపీ ఫైబర్‌నెట్‌లో బాక్సుల కొరత ఉందని త్వరలో ఆపరేటర్లకు ఫైబర్‌నెట్ బాక్సులు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఏపీ ఫైబర్‌నెట్‌కు సంబంధించి ఆపరేటర్లు ఎలాంటి భయాందోళనలు పెట్టుకోవద్దని, త్వరలోనే ఏపీ ఫైబర్ నెట్ నెట్ వర్క్‌ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని జీవీరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# ఘనంగా అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం



పార్వతీపురం (చైతన్యరథం): స్థానికంగా ఉన్న వనరులను ఉపయోగించుకుని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించా లని ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ మత్స్యకారులను కోరారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. సాంకేతికంగా వేటకు సంబంధించి శిక్షణను తీసుకునే విధంగా అధికా రులు చర్యలు చేపట్టాలన్నారు. తోటపల్లి రిజర్వాయర్ లైసెన్స్ మంజూరుకు దరఖాస్తులు అందాయని, సమగ్ర నివేదికలు అందించాలని సం బంధిత శాఖాధికారులను కోరారు. అనంతరం సీతంపేట ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌తో కలిసి మత్స్యకారులకు కూలింగ్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార శాఖాధికారులు పాల్గొన్నారు.

# భోగాపురం వసతిగృహంలో విద్యార్థుల కష్టాలు

## •చలికాలంలో కటిక నేలపైనే నిద్ర... పట్టించుకోని అధికారులు

భోగాపురం (చైతన్యరథం): ఇటు చల్లని నేల. అటు వణికించే చలి. ఇరుకిరుకు గది. ఆ గదిలో 70 మంది విద్యార్థులు. రాత్రి వేళ చల్లగా ఉంటుందనే భయంతో మామూలు నేలపై కాలు పెట్టడానికే సంకోచించే పరిస్థితి. అలాంటి నేలపై రాత్రంతా నిద్రపోవాల్సి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇదీ భోగాపురంలోని బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థుల దుస్థితి. ఇక్కడ వసతిగృహంలో ఐదు నుంచి పదో తరగతి వరకు 70 మంది విద్యార్థులు చదువుతున్నారు. గతంలో ఉన్న భవనం శిథిలమవడం... అద్దె భవనం దొరక్కపోవడంతో... స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని ఓ గదిలో వీరందరికీ వసతి సౌకర్యం కల్పించారు. అందులోనే గోడలకు ఆనుకొని సామా న్లు ఉంచుతూ...ఆ మధ్యలో విద్యార్థులు ఉంటున్నారు. ఆ ఇరుకు ప్రదేశంలో 70 మంది ఒకేచోట చదువుకుంటూ... రాత్రయితే ఒకేచోట చల్లని నేలపై నిద్రిస్తూ అవస్థలు పడుతున్నారు. తమ బిడ్డలు చదువుకొని ప్రయోజకులవు తారని ఆశించి.. వసతిగృహంలో ఉంచు తున్న తల్లిదండ్రులు... ఈ చిన్నారుల పరిస్థితి చూసి తల్లడిల్లుతున్నారు. అంతమంది మధ్యలో పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతారన్నది అధికారులకే తెలియాలి.



# ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విజయనగరం ఎంపి



విజయనగరం / విజయవాడ (చైతన్యరథం): విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు శుక్రవారం గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడుకు ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలకటంతో పాటు శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు. ఆ తర్వాత కలిశెట్టి అప్పలనాయుడు ఎంపి కేశినేని శివనాథ్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో లేవనెత్తాల్సిన అంశాలతో పాటు, కేంద్రం నుంచి రాష్ట్రానికి వివిధ పథకాలకు సంబంధించి తీసుకురావాల్సిన నిధుల గురించి చర్చించుకున్నారు.

# బెల్ట్ దుకాణాలపై దృష్టి సారించండి : డిప్యూటీ కమిషనర్ ఆదేశం

గ్రామాల్లో బెల్ట్ దుకాణాలపై దృష్టి సారించాలని ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్‌రెడ్డి కోరారు. గురువారం నరసన్నపేట ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులకు త్వరగా చార్జిషీట్లు వేయాలని, రెండేళ్లలో ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన వారిపై బైండ్‌వర్ కేసులు పెట్టాలని కోరారు. మద్యం దుకాణాల్లో నిబంధనలు పాటించే విధంగా విస్తృత తనిఖీలు చేయాలన్నారు. గంజాయి అమ్మకాలు లేకుం డా చర్యలు తీసుకోవాలని ఎన్‌పీఎల్ మద్యం రాకుండా వాహనాలను తనిఖీలు చేయాలని ఆదేశించారు. కల్తీ మద్యం లేకుండా చేయాలని, సారాయి బట్టీలను గుర్తించి వాటిని ధ్వంసం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ రమణ, ఎస్ఐ గురుమూర్తి పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వ నమోదుకు భారీ స్పందన

**●శాశ్వత సభ్యతం తీసుకున్న 20 మంది... అభినందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



ఏలూరు (చైతన్యరథం): ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో శు క్రవారం చేపట్టిన తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపుతో ఏలూరు పార్లమెంట్ పరిధిలోని నాయకులు శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తొలిరోజు ఒక్కొక్కరు లక్ష రూ పాయల చొప్పున 20 మంది నాయకులు చెల్లించి ఎంపీ సమక్షంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు మ రికొందరు నాయకులు సిద్ధంగా ఉన్నారని ఎంపీ తెలిపారు. తన పిలుపుకు స్పందించి తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు ముం దుకు వచ్చిన నాయకులను ఎంపీ అభినందించారు. శాశ్వత సభ్యత్వ నమోదుకు సహకరించిన నాయకులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ, శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా అత్యధిక సభ్యత్వాలు చేసి ఏలూరు పార్లమెంటును ఆదర్శంగా నిలపాలని ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్షల కోట్లు దోచుకున్న జగన్‌కు ఇంకా శిక్ష పడకపోవడమా?

**● అమెరికాలో నమోదైన కేసుల నుంచి జగన్ తప్పించుకోవడం అసాధ్యం : గోరంట్ల బుచ్చయ్య**

అమరావతి: లక్షల కోట్ల రూపాయలు దోచేసిన జగన్‌రెడ్డికి ఇప్పటికీ శిక్ష పడకపోవడమేంటో అర్థం కావడం లేదని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఉత్తర భారతంలో రూ.100 కోట్ల అవినీతి కేసుల్లోనూ అనేక మంది సీఎంలు జైలుపాలయ్యారని గుర్తు చేశారు. చట్టంలోని లొసుగులు అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి మన దేశంలో తప్పించుకుంటున్నారని ఆరోపించారు. అదానీ విద్యుత్ ఒప్పందాలపై అమెరికాలో నమోదైన కేసుల నుంచి జగన్ తప్పించుకోవడం అసాధ్యం అని వ్యాఖ్యానించారు. భారత్లో తనపై ఉన్న కేసుల విచారణలను వాయిదా వేయించుకోవచ్చు కానీ.. అమెరికాలో కేసులు వాయిదా వేయించుకునే అవకాశం లేదని పేర్కొన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల సమస్యలు పట్టించుకోకుండా.. జగన్ బెంగళూరుకు పారిపోవడం దారుణమన్నారు. అసెంబ్లీకి వచ్చే ఉద్దేశం లేకపోతే జగన్ సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలందరూ రాజీనామా చేయాలని గోరంట్ల డిమాండ్ చేశారు. ఈ విషయంపై జగన్ రెడ్డితో సంబంధం లేకుండా వైసీపీ ఎమ్మెల్యేలు పునరాలోచన చేయాలని సూచించారు.



# పోలవరం ప్రాజెక్టు అంగుళం కూడా ఎత్తు తగ్గదు : నిమ్మల



అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించే ప్రసక్తే లేదని ఏపీ జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తేల్చి చెప్పారు. ముందుగా నిర్ణయించినట్లే ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుతో నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వమే ఆ ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించిందని.. ఏపీ శాసన మండలిలో వైసీపీ సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు. క్యాబినెట్ ఆమోదించడం సహా తగ్గించిన ఎత్తు ప్రకారం కావాల్సిన నిధులను విడుదల చేయాలని అప్పటి సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను సభలో చూపించారు. 2020 వరకు ఫేజ్ 1, 2 అనేది లేదని, ఆ తర్వాతే రెండు ఫేజులుగా మార్చారని విమర్శించారు. చేసిందంతా చేసి ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లకు తగ్గిస్తున్నామని వైకాపా సభ్యులు తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సాక్షిలో రాసిన తప్పుడు వార్తలను వైకాపా సభ్యులు సభలో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలాగా తాము మోసం, దగా చేయబోమని, పూర్తి స్థాయి ఎత్తులోనే ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు.

# పల్లె సీమల్లో ప్రగతిదారులు



పి.గన్నవరం (చైతన్యరథం): గత అయిదేళ్ల కాలంలో గ్రామీణ రహదారులపై అంతులేని నిర్లక్ష్యం నెలకొంది. ప్రజలు తమ ఇబ్బందులను మొరపెట్టుకున్నా నాటి వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఫలితంగా రాకపోకలకు నరకాన్ని చవిచూడాల్సి వచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం రహదారుల బాగుకు దృష్టిపెట్టింది. మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని అక్టోబరు 2న రాష్ట్రవ్యాప్తంగా 'పల్లె పండగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అదే రోజున గ్రామసభలు ఏర్పాటుచేసి వచ్చిన తీర్మానాలను ప్రామాణికంగా తీసుకుని పల్లె రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఇవి చకచకా సాగిపోతున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 7 నియోజకవర్గాల్లోని 385 గ్రామ పంచాయతీల్లో పల్లె పండగ పనులకు ప్రాధాన్యం కల్పించారు. వచ్చే సంక్రాంతికి ముందుగానే పూర్తికానున్నాయి. నూతన సీసీ రోడ్లతో పల్లెల్లో సమస్య తొలగనుంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో వీటిని చేపట్టారు. జిల్లావ్యాప్తంగా సుమారు రూ.55 కోట్లతో 774 రోడ్లు ఏర్పాటవుతున్నాయి. నిడివిని బట్టి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఒక్కో పనికి కేటాయించారు.

# టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందించాలి : ముప్పడి

అమరావతి (చైతన్యరథం): టిడ్కో గృహాలను 100 శాతం పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో గురువారం ఆయన మాట్లాడుతూ 2014-19లో చంద్రబాబు టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టారని, కొవ్వూరులో 480గృహాలు నిర్మించగా పనులు 80శాతం పూర్తయ్యాయన్నారు. అనంతరం వచ్చిన వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఉంటున్న ఇళ్లకు అద్దెలు, ముందుగా చెల్లించిన వాటా సొమ్ముకు వడ్డీలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంలో బ్యాంకర్లు రుణానికి సంబంధించి ఈఎంఐలు చెల్లించాలని నోటీసులు అందించడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరగా గృహాలను లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. అలాగే వైసీపీ ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని, స్కాలర్‌షిప్‌లు, కాస్మోటిక్ చార్జీలు చెల్లించలేదన్నారు. చాలా భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో అద్దె భవనాల్లో హాస్టల్స్ నడుపుతున్నారన్నారు. వసతిగృహా విద్యార్థులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని ఎమ్మెల్యే ముప్పిడి కోరారు.



# మంత్రి లోకేష్‌కు వేగుళ్ల కృతజ్ఞతలు



అమరావతి (చైతన్యరథం): ఎస్టిమేట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శు క్రవారం రాష్ట్ర ఐటీ శాఖామంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్‌కి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేసారు. తనపై నమ్మకంతో ఎస్టిమేట్ కమిటీ చైర్మన్‌గా నియమించటం పట్ల ఎమ్మెల్యే వేగుళ్ల సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ




ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణలు గురువారం ముగిశాయి. ఒకే ఒక్క అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ చేసు కోగా ఎన్నికలబరిలో ఐదుగురు అభ్యర్థులు నిలి చారు. ఎన్నికల బరిలో నిలిచినవారిలో బుర్రా గోపిమూర్తి, గంధం నారాయణ రావు, నామన వెంకటలక్ష్మి, కవల నాగేశ్వరరావు, పులుగు దీపక్ ఉన్నారు. ఇకనుంచి వీరు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమవ్వనున్నారు. వచ్చేనెల 5న పోలింగ్ జరగనుంది. 9న కౌంటింగ్ జరగనుంది. దీనికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. మొత్తంగా 16,316మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## పాడపాటి తేజస్విని అభినందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తేజస్వి పొడపాటికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తేజస్విని పొడపాటితో చైర్ పర్సన్‌గా మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, గుమ్మడి గోపాల కృష్ణ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక కమిషన్ చైర్పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన పొడపాటి తేజస్వినికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహచర ఎమ్మెల్యేలు, నాయకులతో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# యువత రాజకీయాల్లోకి రావాలి : పెమ్మసాని

◆ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుంది



విజయవాడ (చైతన్యరథం): 'నేటి యువత సెటిల్డ్ లైఫ్ వైపు చూస్తోంది. సాఫ్ట్‌వేర్ వైపే కాదు సమాజంపైనా బాధ్యత కలిగి ఉండాలి. ఒక విజన్ ఉన్న యువత ప్రజా జీవితం లోకి వస్తే అభివృద్ధి పరుగులు పెడుతుంది.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఆంధ్ర ప్రదేశ్ సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్‌పర్సన్‌గా తేజస్వి పొడపాటి బాధ్యతలు స్వీకరిస్తున్న కార్యక్రమం విజయవాడలోని స్థానిక పున్నమి ఘాట్‌లోని హరిత రిసార్ట్స్‌లో శుక్రవారం జరిగింది. ఆ కార్యక్రమంలో పెమ్మసాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత రాజకీయాల్లోకి రావాలని, మిగిలిన అన్ని వర్గాలకు స్ఫూర్తి కలిగించేలా ఉండాలని సూచించారు. సమాజం గురించి ఆలోచిస్తూ నలుగురి క్షేమం కోసం పనిచేసే యువత ఉన్నప్పుడు వంతెనలు, రహదారుల నిర్మాణం వంటి అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతుందని తెలిపారు. ఉదాహరణకు వైసీపీ గత ఐదేళ్ల పాలన ఒకసారి పరిశీలిస్తే మంత్రులందరూ ఎక్కడున్నారో కూడా ఎవరికి తెలియని పరిస్థితి ఉందని, ఫలితంగా రాష్ట్రంలో అభివృద్ధి సన్నగిల్లిందని అన్నారు. కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన వారికి, యువతకు అవకాశం కల్పిస్తూ, ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, మంత్రి నారా లోకేష్‌కి ఈ సందర్భంగా పెమ్మసాని ధన్యవాదాలు తెలియజేశారు. కష్టపడి పనిచేసే వారికి అవకాశం కల్పిస్తే మరింత ఉత్సాహంగా పనిచేయగలరని బాబు మరోసారి రుజువు చేశారన్నారు.

**గంజాయి బ్యాచ్‌పై చర్యలు తీసుకోండి**

గుంటూరు నగరంలోని గంజాయి బ్యాచ్‌కు తగిన గుణపాఠం చెపాల్చని పెమ్మసాని చంద్రశేఖర్ పోలీసులకు అదేశాలు జారీ చేశారు. శుక్రవారం నగరంలోని బృందావన్ గార్డెన్స్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ - ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రెస్సింగ్ అండ్ ఎమర్జెన్సీ రూమ్, ఫార్మసీ, మెటర్నిటీ, పురుషుల విభాగం, అడ్మినిస్ట్రేషన్ తదితర విభాగాలను పెమ్మసాని పరిశీలించారు. వైద్యాధికారులతో మాట్లాడి హెల్త్ సెంటర్ నిర్వహణ, విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లతో మాట్లాడుతూ హెల్త్ సెంటర్లో ఉన్న సౌకర్యాలు, ఇబ్బందుల గురించి అడిగారు. అనంతరం పెమ్మసానితో వైద్యులు మాట్లాడుతూ రాత్రి వేళల్లో పలువురు ఆగంతుకులు ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలోకి గంజాయి మత్తులో వస్తున్నారని చెప్పారు. ఆ మత్తులో ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద ఆందోళన సృష్టిస్తున్నారని, రాత్రి వేళలో భద్రత లేని పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందర్భంగా పలువురు వైద్యులు ఆయనకు ఫిర్యాదు చేశారు. రాత్రి వేళలో భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని ఈ సందర్భంగా మంత్రిగారికి సిబ్బంది ఫిర్యాదు చేశారు. అలాగే ప్రైమరీ సెంటర్ ప్రహరీ గోడ నిర్మాణం పెండింగ్‌లో ఉండటం వల్ల పలు సమస్యలు ఎదురవుతున్నాయని తెలియజేశారు. మరోసారి గంజాయి బ్యాచ్ పరిసరాల్లో కనిపించకుండా చేయాలని పోలీస్ అధికారులకు పెమ్మసాని ఆదేశించారు.

# మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరిలో మెగా జాబ్ మేళా

◆ ఈ నెల 24న మంగళగిరి వీటీజేఎవమ్ కాలేజీ నుందు జాబ్ మేళా

◆ పాల్గొననున్న 50కి పైగా ప్రముఖ కంపెనీలు




మంగళగిరి టౌన్ (చైతన్యరథం): పట్టణంలోని వీటీజేఎం అండ్ ఐవిటీఆర్ డిగ్రీ కాలేజ్ నందు ఈ నెల 24వ తేదీ ఆదివారం నాడు మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 10 గంటల నుండి జరగనున్న మెగా జాబ్ మేళాలో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి 50 కు పైగా కంపెనీలు ముందుకు వచ్చినట్లు నిర్వహకులు తెలిపారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిన వారు, ఇంటర్, డిప్లమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, బీఈ, బీటెక్, ఎంటెక్, బీఏ, బీఎస్సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత కలిగిన యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 24వ తేదీన మంగళగిరి ఉదయం 10 గంటల కల్లా బయోడేటా ఫామ్‌తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. జాబ్ మేళాకు సంబంధించి మరిన్ని వివరాలకు 9642333668, 9030047303, హెచ్ఆర్ 8886111981 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు https://forms.gle/qWTz5ZiDJXMXkBCV6 వెబ్ సైట్‌లో తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి మార్గాలను చూపించడం కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేవలం మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వారు మాత్రమే అర్హులు అన్నారు.

# అసెంబ్లీకి రాని వారికి పదవులు కావాలా?

◆ జగన్‌రెడ్డి దోపిడీలు ఖండాంతరాలు దాటాయి : లుక్కా



విజయవాడ (చైతన్యరథం): అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై స్పందించని వైసీపీ శాసనసభ్యులకు పదవులు కావాలా? జగన్‌రెడ్డి అరాచక పాలనకు ప్రజలు కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారని, గెలిచిన ఆ 11 మంది వైసీపీ శాసన సభ్యులు శాసనసభకు వచ్చి, కనీసం తమ తమ నియోజకవర్గాల్లోని సమ స్యలను కూడా చర్చించకుండా, ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని మాట్లాడటం దారుణమని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్‌గౌడ్ మండిపడ్డారు. శాసనసభలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి, పబ్లిక్ అంచనాల కమిటీలకు ఎన్నిక అవ్వాలంటే అభ్యర్థికి కనీసం 18 మంది మద్దతు ఉండాలన్న నిబంధన ఉందనే విషయం వైసీపీ నాయకులకు తెలియకపోవడం బాధాక రమన్నారు. పీఏసీ చైర్మన్ పదవి కోసం వైసీపీ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కనీస అర్హత లేకుండా మొండిగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ఏకగ్రీవం కావాల్సిన పదవులకు ఎన్నికలు వచ్చేలా చేసి, సభా సమయాన్ని వృధా చేశారని, ఎన్నిక సమయానికి కనీసం తన ఓటు కూడా వేసుకోకుండా బహిష్కరించామని పెద్దిరెడ్డి వారి సహచర ఎమ్మెల్యేలు వెళ్లిపోవడం మూర్ఖత్వానికి పరాకాష్ట అని అన్నారు. జగన్‌రెడ్డికి అసెంబ్లీలో కొనసాగే అర్హత లేదని, ప్రతిపక్ష హోదా, అసెంబ్లీలో చైర్మన్ పదవులను కోరుకుంటూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వైసీపీకి భవిష్యత్తులో మనుగడ ఉండదన్నారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 2021లో పవర్ సెక్టార్‌లో చేసిన రూ.1750 కోట్ల అవినీతి బయటపడిందని, జగన్‌పై తాజాగా అమెరికాలోని ఎఫ్‌బిఐ వారు కూడా కేసులు పెట్టారంటే ఎంతటి ఆర్థిక నేరానికి పాల్పడ్డారో అర్థం చేసుకోవచ్చునన్నారు. జగన్‌రెడ్డి చేసిన అవినీతి ఖండాంతరాలు దాటాయని, జైలు శిక్ష తప్పదని లుక్కా హెచ్చరించారు.

# ఎంపి కేశినేని శివనాథ్‌ను కలిసిన గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి

విజయవాడ (చైతన్యరథం): ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఎంపి కేశినేని శివనాథ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని గురునానక్ కాలనీలోని టీడీపీ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపి కేశినేని శివనాథ్‌ను కలిసి చిత్రపటం బహుకరించారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనందుకు వీరంకి వెంకట గురుమూర్తికి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. కార్యకర్త స్థాయి నుంచి టీడీపీ స్టేట్ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసిన వీరంకి ఈ పదవికి అర్హుడని కేశినేని శివనాథ్ కొనియాడారు. రాష్ట్రంలో బీసీలకు తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. అటు పార్టీకి ఇటు ప్రజలకి మరింత సేవ చేసి రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. తనకి అభినందనలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్‌కు వీరంకి వెంకట గురుమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.



# ఆంధ్ర రైతులు నీటి హక్కులు కాపాడాలి

◆ కే.ఆర్.ఎం.బి కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయాలి



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు పూర్తియిన నేపథ్యంలో గత విధ్వంసక వైసీపీ ప్రభుత్వ అనాలోచితంగా కృష్ణా బేసిన్ దాటి విశాఖపట్నంలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కే.ఆర్.ఎం.బి) ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని పునః సమీక్షించి కే.ఆర్.ఎం.బి కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయాలని టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కోరారు. శుక్రవారం విజయవాడ గురునానక్ కాలనీలోని మచిలీపట్నం పార్లమెంటు సభ్యుని క్యాంపు కార్యాలయంలో ఎంపీ వల్లభనేని బాలశౌరిని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో సాగునీటి సంఘాల రాష్ట్ర సారధులు కృష్ణాజిల్లా పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ గుండపనేని శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా మైలవరం డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ బొర్రా అశోక్ కుమార్, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావర ప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు తదితరులతో కలిసిపూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. అనంతరం గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... 2014 నుంచి 2019 వరకు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాల మేరకు విజయవాడలోనే కే.ఆర్.ఎం.బి కార్యాలయం ఏర్పాటు చేయటానికి 2015లో ఇబ్రహీంపట్నంలో భవనాలను కూడా సిద్ధం చేసిందని, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ కూడా మొదట్లో కేఆర్.ఎం.బి కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయాలని కేంద్ర జలశక్తి శాఖకు లేఖలు వ్రాసిందని, కానీ దానికి విరుద్ధంగా 2020 డిసెంబరులో కే.ఆర్.ఎం.బి కార్యాల యాన్ని కృష్ణా బేసిన్ అవతల గోదావరి బేసిన్ దాటి 370 కి.మీ. దూరంలో వున్న విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని జగన్ నిర్ణయం తీసుకోవడం దారుణమన్నఅరు. ఈ నిర్ణయాన్ని పునః సమీక్షించి కృష్ణానదీ పరీవాహక ప్రాంతంలో శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజి క్రింద ఉమ్మడి కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 30 లక్షల ఎకరాల ఆయకట్టుకు అనువుగా కృష్ణానది ఒడ్డున రైలు, రోడ్డు, విమాన సౌకర్యం కలిగి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు, తెలంగాణ ప్రభుత్వ అధికారులు, ఆయకట్టుదారులు, నీటి సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను కే.ఆర్.ఎం.బి దృష్టికి తీసుకు రావటానికి వీలుగా విజయవాడలోనే కే.ఆర్.ఎం.బి కార్యాలయాన్ని ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం ఎం.పి వల్లభనేని బాలశౌరి దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్యచౌదరి, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, ఏలూరు జిల్లా ముసునూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీదను దినేష్ రెడ్డి శాలువాతో సన్మానించారు.



## కొండవీడు కోటను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దండి

◆ పర్యాటక శాఖ మంత్రిని కోరిన టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి



అమరావతి (చైతన్యరథం): 700 సంవత్సరాల క్రిందటే, రెడ్డిరాజుల రాజధానిగా వర్ధిల్లిన కొండవీడు కోట ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడి అభీష్టానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్‌ను అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు కోరడం జరిగింది. శాసనసభా సమావేశాల సందర్భంగా పర్యాటక రంగంపై జరిగిన చర్చలో పురాతన చరిత్ర కలిగిన కొండవీడు కోట విశిష్టతను, పర్యాటక కేంద్రంగా కొండవీడును తీర్చిదిద్దడానికి ఉన్న అవకాశాలను ప్రత్తిపాటి సభకు వివరించారు. కొండవీడు కోట పైన సంవత్సరాంతం నీటితో ఉండే 3 సరస్సులు, ఊట బావి ఉన్నాయని, అలాగే శివాలయం, నరసింహ స్వామి ఆలయం, లక్ష్మీ దేవి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, వేమన్న స్వామి ఆలయం, కత్తుల బావి వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని ప్రత్తిపాటి తెలిపారు. 2019లో కొండ పైకి ఘాట్ రోడ్డు నిర్మాణం నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు గారి హయాంలోనే జరిగిందని,ఆ ఘాట్ రోడ్డు ప్రారంభోత్సవ సమయంలో బాబు గారు ఘాట్ రోడ్డు నిర్మాణం చూసి తిరుపతి ఘాట్ రోడ్డును తలపించే విధంగా ఈ రోడ్డు ఉన్నదని ప్రశంసించారని వారు తెలిపారు. ఆ రోజు జరిగిన బహిరంగ సభలో బాబు గారు చౌడవరం నుండి టన్నెల్ ద్వారా 5 కిలోమీటర్ల దూరంలో రహదారి నిర్మాణం చేపడతానని, కలకత్తా - చెన్నై జాతీయ రహదారి నుండి కేవలం నిముషాల వ్యవధిలో కొండవీడుకు పర్యాటకులు చేరుకునే విధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని ప్రత్తిపాటి పుల్లారావు సభకు గుర్తు చేశారు. అక్కడ పెద్దగా అభివృద్ధి చేయకుండానే పర్యాటకులు పెద్ద ఎత్తున ఇప్పటికే వస్తున్నారని అక్కడ పర్యాటక శాఖ మరింత దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తే, రాజధాని అమరావతి కి అత్యంత సమీపంలో ఉండే పెద్ద పర్యాటక కేంద్రంగా కొండవీడు మారుతుందని, తద్వారా రాష్ట్ర ఆదాయం, స్థానిక ప్రజలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అక్కడ ఉన్న నవనీత కృష్ణుని ఏకశిలా విగ్రహం, ఆలయం శ్రీ కృష్ణ దేవరాయలు కాలంలో నిర్మించడం జరిగిందని,ప్రపంచంలో అటువంటి విగ్రహం ఎక్కడా లేదని, అందుకే సదరు ప్రాంతంలో ఆలయాన్ని నిర్మించడానికి ఇస్కాన్ సంస్థ వారు ముందుకు వచ్చారని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అలాగే అక్కడ గోల్కొండ హోటల్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి వంటి పారిశ్రామికవేత్తలు 10 ఎకరాలు కేటాయిస్తే, 5 స్టార్ హోటల్ కట్టేందుకు సిద్ధంగా ఉన్నానని ముందుకు వచ్చారని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న కొండవీడు కోట ప్రాంతాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడానికి తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు.

## ఓటింగ్ బాయ్‌కాట్ చేసే వాళ్లు నామినేషన్‌లు ఎందుకు వేశారు?: చీఫ్ విప్ జీవీ




వినుకొండ (చైతన్యరథం): ఓటింగ్ బాయ్‌కాట్ చేసే వాళ్లు నామినేషన్లు ఎందుకు వేశారో సమాధానం చెప్పాలని జగన్, వైకాపాను ఉద్దేశించి సూటిగా ప్రశ్నించారు అసెంబ్లీలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్యంపై, ప్రజలన్నా ఎలాగూ గౌరవం లేదు, కనీసం చట్ట సభలపై అయినా గౌరవ, మర్యాదలు లేకుండా పోయాయని ధ్వజమెత్తారు. ఎంతో అమూల్యమైన అసెంబ్లీ సమయాన్ని వృథా చేయడం ఎందుకని జగన్ రెడ్డికి చురకలు వేశారు. శుక్రవారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జీవీ ఆంజనేయులు జగన్, వైకాపా పోకడలపై నిప్పులు చెరిగారు. ఇప్పుడు ఓటింగ్‌కు రాము అన్న ప్రబుద్ధులు అలాంటప్పుడు పీఏసీ సభ్యత్వాలకు ఎందుకు పోటీలో నిలిచారో చెప్పాలని నిలదీశారు. ఎన్నికల్లో ప్రజలు వారికి ఓట్లు వేసి గెలిపించింది తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని కబుర్లు చెప్పడానికి కాదని గుర్తుంచుకోవాలన్నారు చీఫ్ విప్ జీవీ. గత హయాంలో తెలుగుదేశం పార్టీ తరపున 23 మందే గెలిచినా బాధ్యతగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాటం చేశామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు జగన్ రెడ్డి మాత్రం తనకు సీఎం పదవి ఉంటేనే అసెంబ్లీకి వస్తానని చెప్పడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు జీవీ. అసెంబ్లీకి రాని వాళ్లకు పదవులు ఎందుకు, తక్షణమే రాజీనామా చేయాలన్నారు. అన్నింటికీ మించి అసెంబ్లీకి రాని వాళ్లు అసెంబ్లీలో పదవులు మాత్రం అడగడమే పెద్ద విడ్డూరంగా ఉందన్నారు. దానిని బట్టే వాళ్లు పదవుల కోసమే పనిచేసే నేతలని అర్థమవుతోందన్నారు. ఇదే సందర్భంగా ప్రజలు ఎప్పుడో వైసీపీని బాయ్‌కాట్ చేశారన్న జీవీ అందుకే వారిని మొన్నటి ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పారన్నారు. అయినా జగన్ రెడ్డిలో మార్పు రాకపోవడం దురదృష్టమన్నారు. జగన్ హయాంలో గడిచిన అయిదేళ్లు ఆంధ్రప్రదేశ్‌లో తాలిబాన్ పాలన సాగిందన్న చీఫ్ విప్ జీవీ.. పెద్దిరెడ్డి నియోజకవర్గంలో అంతకంటే ఘోరమైన పరిస్థితులు చూశామన్నారు. ఇప్పటికీ ఇదే వికృత పోకడలు సాగిస్తే వైసీపీని ప్రజలు శాశ్వత సమాధి చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## జడ్పీటీసీ సభ్యురాలిపై టీడీపీ నాయకులు మండిపాటు

◆ తప్పుడు ప్రకటనలను సహించేది లేదని హెచ్చరిక

కృష్ణా(గన్నవరం): దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గన్నవరం జడ్పీటీసీ సభ్యురాలు ఎలిజబెత్‌రాణి మాట్లాడుతున్నారని టీడీపీ నాయకులు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు పడమట రంగారావు, నాయకులు బోడపాటి రవికుమార్, బుస్సే నాగప్రసాద్, బడుగు ఝాన్సీ ఇతరులతో కలిసి తెలుగుమహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు మేడేపల్లి రమా మాట్లాడుతూ.. జడ్పీటీసీగా గెలిచిన మూడేళ్ల కాలంలో ఒక్క రోడ్డు నిర్మాణం, ప్రజాసమస్యను పరిష్కరించారా అని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వంశీమోహన్ అనుచరుడు గొంది పరంధామయ్య అనే వ్యక్తి ప్రభుత్వ వాగు స్థలం ఆక్రమించి వ్యాపార కార్యకలాపాలకు వినియోగించుకోవడం, అక్రమ కట్టడాలు నిర్మిస్తే అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చిన అనంతరం కూల్చివేశారన్నారు. అధికార అండదండలతో చేసిన ఆక్రమణలను సీఆర్డీఏ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు కూల్చివేస్తే దానిని కక్ష సాధింపు చర్యగా అభివర్ణించడంపై తీవ్ర విమర్శలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గంలో టీడీపీ కార్యాలయంపై దాడి చేసి బాధితులపైనే అక్రమ కేసులు, నాయకుల ఆస్తుల కూల్చివేతలు చేసినప్పుడు ఎక్కడి వెళ్లారంటూ జడ్పీటీసీ సభ్యురాలు ఏఈ.రాణిని ప్రశ్నించారు. తమ ఇంటి ముందు ఉన్న రోడ్డులోని గోతులు పూడ్చలేని స్థితిలో ఉండి అనవసర విమర్శలు చేయడం తగదన్నారు. ఇకపై కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై స్థానికంగా తప్పుడు ప్రకటనలు ఇస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో గన్నవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి కుమార్, రాష్ట్ర టి.యన్.టి.యూ.సి కార్యదర్శి బుస్సే నాగప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు పడమటి రంగారావు, మాజీ యమ్.పి.టి.సి సభ్యులు బేతాళ ప్రమీలారాణి, టిడిపి నేతలు దూబా శాంతమ్మ, మోజస్, బడుగు ఝాన్సీ, మున్నా రామకృష్ణ, కారంపూడి కుమారి తదితరులు పాల్గొన్నారు.



## బమోడైవర్సిటీ బోర్డు చైర్మన్‌గా నీలాయపాలెం ప్రమాణస్వీకారం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డు చైర్మెన్ గా టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, నీలాయపాలెం విజయకుమార్ గారు గుంటూరు జిల్లా, నాగార్జున యునివర్సిటీ ఎదురుగా, రెయిన్ ట్రీ పార్క్ అపార్ట్మెంట్స్ లోని సంస్థ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి టీడీపీ నేతలు అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏపీ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, ఉండవల్లి శ్రీదేవి, ఏపీ ఏనార్టీ మాజీ డైరెక్టర్ చప్పిడి రాజశేఖర్, టీడీపీ కేంద్ర కార్యాలయ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర పాల్గొన్నారు.

## ఖండాలు దాటిన జగన్ రెడ్డి అవినీతి ఖ్యాతి



గుంటూరు (చైతన్యరథం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను "హైదరాబాదు"ను ప్రపంచ పటంలో పెట్టిన ఘనత చంద్రబాబుది అయితే తెలుగువారి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయ కోర్ట్ బోనులో నిలబెట్టిన ఘనత జగన్‌రెడ్డిదేనని టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి మండిపడ్డారు. జగన్‌రెడ్డి "అవినీతి ఖ్యాతి ఖండాలు దాటి అంతర్జాతీయ స్థాయికి" చేరుకుందని దుయ్యబట్టారు. ఇటువంటి వ్యక్తి అసెంబ్లీకి రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని దుషిస్తారని, ఇలా దూషించే ముందు జగన్‌రెడ్డికి ఉన్న అర్హత ఏంటో తెలుసుకోని మాట్లాడితే ప్రజలు హర్షిస్తారని అన్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలో పాల్గొన్న అనంతరం గల్లా మాధవి మీడియాతో మాట్లాడుతూ... తీవ్ర ఆర్థిక నేరాలకు పాల్పడిన జగన్‌రెడ్డి, జైలుకు వెళ్లి వచ్చిన కూడా అదే పరంపరను కొనసాగిస్తూ, ముఖ్యమంత్రి హోదాలో రాష్ట్రాన్ని దోచుకొని తిన్నారనేందుకు అమెరికా ప్రభుత్వం జగన్‌రెడ్డి భారీగా వేల కోట్ల రూపాయలు ముడుపులు తీసుకున్నారని అభియోగం మోపటమే సాక్ష్యమని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. అధికారం కోసం బాబాయిని చంపేసి, ఆస్తి కోసం తల్లిని, చెల్లిని గెంటేసిన జగన్‌రెడ్డి కూడా చంద్రబాబునాయుడి కుటుంబం గురించి నోటికొచ్చినట్లు మాట్లాడటం దారుణమన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యల గురించి మాట్లాడమంటే, ప్యాలెస్‌లో కూర్చొని ఇష్టానుసారంగా నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. జగన్ రెడ్డి) ఖాతాలోకి మరొక ఆర్థిక నేరం చేరిందని, ఇప్పటివరకు సిబిఐ, ఈడి కేసులు ఎదురుకున్న ఆయన రూ.1,750 కోట్లు ముడుపులుగా పొందారని అమెరికా ప్రభుత్వం అభియోగం మోపిందంటే ఏస్థాయిలో అవినీతికి పాల్పడ్డారో అర్థం చేసుకోవచ్చునన్నారు.

## పార్టీ సభ్యత్వం ఒకచక్కటి భరోసా



చీరాల (చైతన్యరథం): నియోజకవర్గంలో ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ఆదేశాల మేరకు శుక్రవారం వేటపాలెం మండలం టెంకాయచెట్లపాలెం, వెంకట సుబ్బయ్య పాలెంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సప్పిడి వెంకట్రావు, యర్రా శివ నాగమల్లేశ్వరి, జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని, కార్యకర్త ఎవరైనా మరణిస్తే వారికి మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు పార్టీ అందిస్తుందని నాయకులు తెలిపారు. కార్యకర్తల పిల్లల విద్యా, వైద్య ఖర్చులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. టీడీపీ సభ్యత్వం కలిగి ఉండటం ప్రతి ఒక్కరికి చక్కటి భరోసా కల్పిస్తుందని వారు తెలిపారు.

# రాయచోటిలో క్రిటికల్ కేర్ బ్లాక్

**రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హామీ**



అమరావతి చైతన్యరథం: తీవ్ర అనారోగ్యంతో ఉన్న రోగులకు చికిత్స అందించేం దుకు రాయచోటిలో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు రూ.30 కోట్లు మంజూరు చేయమన్న ట్లు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. శు క్రవారం సచివాల యంలో సత్యకుమార్‌ను రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసా ద్‌రెడ్డి కలిశారు. భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్రిటికల్ కేర్ బ్లాక్‌ల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. రాయచోటిలో ఏర్పాటు చేస్తే తీవ్రమైన కేసులకు చికిత్స అందించే సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని కోరారు. క్రిటికల్/ట్రామా కేర్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా రోగులకు ప్రత్యేక సంరక్షణ, పర్యవేక్షణ అవసరమైనందున ప్రస్తుత ఐసీయూ సామర్థ్యం సరిపోదని అందువల్ల మెరుగైన పేషెంట్ కేర్ కోసం రాయచోటిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు రూ.30 కోట్లు మంజూరు చేయాలని కోరారు.దీనిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి మంజూరు చేయనున్నట్లు తెలిపారు.బ్లాక్ మంజూరుకు హామీ ఇచ్చిన మంత్రికి సత్యకుమార్‌కు మరో మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే హోదాలో తొలిసారిగా

# ఘనంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు

**కోవూరు సర్వతోముఖాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి - శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు చేజెర్ల, కోటంరెడ్డి తదితరులు**



నెల్లూరు చైతన్యరథం: కోవూరు శాసనసభ్యురాలు, టీటీడీ పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ బీసీ (ముదిరాజ్)సాధికార సమితి కన్వీనర్ పీఎల్ రావు ఆధ్వర్యంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసు లురెడ్డితో కలిసి పలువురు నేతలు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుత వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాలలోకి రాక మునుపే వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున ధార్మిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి భారీ మెజారిటీతో శాసన సభకు ఎన్నికయ్యారని వివరించారు. తొలిసారి ఎమ్మెల్యే అయినప్పటికీ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.

ప్రభుత్వ నిధులతో పాటు, తన సొంత నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడపిస్తున్నారన్నారు. రైతాంగ కోసం తన సొంత నిధులతో రెండు మిషన్లు కొనుగోలు చేసి నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాలువల్లో పూడిక తీయించారన్నారు. పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారికి తగిన సహాయం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే హోదాలో తొలి జన్మదినం జరుపుకుంటున్న ప్రశాంతిరెడ్డి రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తోపాటూ బీజేపీ నాయకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**అసెంబ్లీ ప్రాంగణంలో...**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి అనిత సహచర మహిళా ఎమ్మెల్యేలు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటస చేసిన కేక్‌ను కట్ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత తన కెమేరాతో వేడుకను క్లిక్ మనిపించారు.

## వాయులింగేశ్వరుడి సన్నిధిలో కేంద్ర మంత్రి



శ్రీకాళహస్తి, చైతన్యరథం: కేంద్ర క్రీడా శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖద్సే కుటుంబ సభ్యులతో శుక్రవారం కాళహస్తిలోని వాయులింగేశ్వరుడిని దర్శించుకున్నారు.వీరిని ఆంధ్రప్రదేశ్ శాప్ ఛైర్మన్ రవి నాయుడు మరియు శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో బాపిరెడ్డి దక్షిణ గోపురం వద్ద ఘన స్వాగతం పలికారు, అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు, స్వామి అమ్మవార్లను దర్శించుకున్న కేంద్ర క్రీడా శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖద్సే. అనంతరం మృత్యుంజయ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద కేంద్ర మంత్రి మరియు వారి కుటుంబ సభ్యులకు వేద పండితులు ఆశీర్వదించారు, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను శాప్ ఛైర్మన్ రవి నాయుడు,ఆలయ ఈవో బాపిరెడ్డి అందజేశారు, కేంద్ర క్రీడా శాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ క్రీడారంగంలో దేశం గర్వించదగ్గ క్రీడాకారులు ఉన్నారని వాళ్ళని ప్రోత్సహించే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు,2036 నాటికి ఒలంపిక్ ఇండియాలో నిర్వహించే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ ఛైర్మన్ రవి నాయుడు వినతులు మేరకు ఆంధ్రప్రదేశ్లో క్రీడాకారులకు ప్రోత్సహించే విధంగా, క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## అంధులు ఎందులోనూ తక్కువ కాదు

- తెలుగు రాష్ట్రాల్లో అంధ విద్యార్థుల కోసం
- ఎమ్మెమ్మార్ ఫౌండేషన్ వినూత్న సేవా పథకం
- డీఎస్సీ, టెట్, పోటీ పరీక్షల సిలబస్ రికార్డింగ్
- ఆడియో సిడీని ఆవిష్కరించిన

ఏపీ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ



ఒంగోలు, చైతన్యరథం:తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అంధ విద్యార్థుల కోసం ఎంఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ, టెట్, పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను రికార్డింగ్ చేయించారు. ఫౌండేషన్ ఛైర్మన్ మక్కెన థామస్ నేతృత్వంలో జరిగిన ఈ ఆడియో రికార్డింగ్ సీడీని శుక్రవారం భాగ్యనగర్ 3వ లైన్లోని ప్రకాశం జిల్లా టీడీపీ కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఆవిష్కరించారు ల్యాప్ టాప్‌లో ఆడియో రికార్డింగ్‌ను ఆయన విన్నారు.ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులను అడిగి పలు విషయాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంధులు ఎందులోనూ తక్కువ కాదని పేర్కొన్నారు. అంధత్వం కలిగిన వారికి సామాన్య మనిషి కన్నా ఎక్కువ మేథా శక్తి ఉంటుందని వివరించారు. అలాంటి వారి భవిష్యత్తుకు సంబంధించిన పోటీ పరీక్షల సిలబస్‌ను వారికి అనుకూల రీతిలో అందిస్తున్న ఎంఎంఆర్ ఫౌండేషన్ను ఆయన అభినందించారు. ఈ అవకాశాన్ని అంధ విద్యార్థులు అందిపుచ్చుకొని మంచి ఉద్యోగాలు పొంది భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ ఛైర్మన్ మక్కెన థామస్ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని నూకసాని కోరారు.ఎంఎంఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. మక్కెన థామస్ మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమని, అలాంటి విద్యను అందరికీ సమాన రీతిలో అందించా లనే ఆకాంక్షతో తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అంధ విద్యార్థుల కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను ఆడియో రికార్డింగ్ చేయించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, పేస్ లెక్చరర్ కె. రాజ్ కిరణ్, సురేష్, తెలుగు రాష్ట్రాల అంధ విద్యార్థులు పాల్గొన్నారు.



# చంద్రగిరి అభివృద్ధికి సాయం చేయండి

**- ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే పులవర్తి**

చంద్రగిరి, చైతన్యరథం: చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధికి సహాయం అందించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సీఎంకు వినతిపత్రం అందజేశారు. పాకాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చి తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. గత ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గమంతా తిరిగిన సందర్భంగా సమస్యలను ప్రత్యక్షంగా ప్రజలతో మాట్లాడానని పేర్కొన్నారు. వారు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను గురించి వివరించారని చెప్పారు. ఎన్నికల ప్రచార సమయంలో సమస్యల వివరాలను తీవ్రతను నమోదు చేసుకొని ఒక నివేదిక రూపంలో అందిస్తున్నట్లు తెలియజేశారు. 2021నవంబర్‌లో సంభవించిన తుఫానుల ప్రభావంతో నియోజక వర్గంలో పలు రహదారులు, క్యాజువేలు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటిని అధికారుల ద్వారా పరిశీలన చేసి అంచనాలు రూపొందామన్నారు. గత ప్రభుత్వం రోడ్లను ప్రజా సమస్యలను పరిష్కరించక పోవడంతో మరింత జటిలమయ్యాయని గ్రామాలలో పూర్తిగా మౌలిక వసతులు లేవని వాటిని ఏర్పాటు చేయటానికి పెద్ద మొత్తంలో నిధులు అవసరమని ముఖ్యమంత్రిని కోరారు. ఈ మేరకు వివరాలతో కూడిన వినతి పత్రాన్నిముఖ్యమంత్రికి అందించానని ఆయన మీడియాతో మాట్లాడుతూ వివరించారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి కి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారన్నారు. అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీఇచ్చినట్లు తెలిపారు.



# పెళ్లకూరులో గురుకుల పాఠశాల

**ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూల స్పందించిన సుళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ కృతజ్ఞతలు**

పెళ్లకూరు చైతన్యరథం: తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేసే విషయమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం ముఖ్యమంత్రిని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి తదితర విషయాలపై చర్చించారు. పెళ్లకూరు మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమెల్యే వినతులపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.





# రాప్తాడు సమస్యలు పరిష్కరించాలి

◆మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

◆సానుకూలంగా స్పందించిన మంత్రులు

అమరావతి (చైతన్యరథం): రాప్తాడు నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే పరిటాల సునీత పలువురు మంత్రుల్ని కలిశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె శుక్రవారం మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఓఎస్డీని కలిశారు. ప్రధానంగా నియోజకవర్గంలోని సమస్యల గురించి వివరించారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో ప్రకాష్ రెడ్డికి సంబంధించిన రాక్రీట్ సంస్థ చేసిన దోపిడీ, పింఛన్లు, రేషన్ కార్డుల తొలగింపు, భూ ఆక్రమాలు వంటి వాటి గురించి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై కచ్చితంగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కలిసి రైతు సమస్యలపై విజ్ఞప్తి చేశానన్నారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వడంతో పాటు 10ఎకరాలు ఉన్న రైతులకు కూడా 90శాతం సబ్సిడీ డ్రిప్ మంజూరు చేయాలని కోరారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సబ్సిడీలు ఇవ్వాలన్నారు.

గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల రేషన్‌కార్డులు, పింఛన్లు తొలగించారని.. నేటికీ అవి పునరుద్ధరించలేదన్నారు. దీనివలన చాలా మంది పార్టీ సానుభూతి పరులు నష్టపోతున్నారన్నారు. కొత్త పథకాలకు కూడా అర్హత కోల్పోతున్నారని వివరించారు. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి ఆత్మకూరు, అనంతపురం రూరల్ తహసీల్దార్ కార్యాలయాలకు భవనాలు మంజూరు చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఓఎస్డీని కలిశారు. పండమేరు బ్రిడ్జి నిర్మాణానికి రూ.1.8 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాలకు రోడ్లు మంజూరు, పెండింగ్‌లో ఉన్న తాగునీటి పథకాల అంశాల గురించి వివరించారు. వీటిన్నింటిపై మంత్రులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే సునీత తెలిపారు.



# బంగారు పతక విజేతకు మంత్రి మండిపల్లి ప్రశంస

◆అంతర్జాతీయ బాడీ బిల్డింగ్‌లో బంగారు పతకం సాధించిన రవికుమార్

రాయచోటి (చైతన్యరథం): ఇటీవల థాయ్‌లాండ్‌లో జరిగిన మిస్టర్, మిస్ వరల్డ్ ప్రొ షో బాడీ బిల్డింగ్ ఫిట్నెస్ చాంపియన్ షిప్‌లో గుంటూరుకు చెందిన ఎన్.రవికుమార్ పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఎన్.రవికుమార్ 65-70 కేజీల కేటగిరీ బాడీ బిల్డింగ్ పోటీలో తలపడి ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని విజయవాడ క్యాంపు కార్యాలయంలో కలిసిన రవికుమార్ మంత్రి చేతుల మీదుగా పసిడి పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రవిని అభినందించి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# టీటీడీ కాటేజీ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి



అమరావతి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానంలో సామాన్య భక్తులకు కాటేజ్ సమస్యలపై ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి శుక్రవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. మొత్తం 7వేల గదులు ఉన్నాయని, అడ్వాన్స్‌గా తీసుకుంటున్న సొమ్ములో, ఆరంభంలో గది తీసుకున్న వ్యక్తి వస్తే తప్ప తీసుకున్న అడ్వాన్సును సిబ్బంది తిరిగి ఇవ్వడం లేదన్నారు. అంతర్జాలం ద్వారా గదులు బుక్ చేసుకున్న వారికి సైతం తీసుకున్న అడ్వాన్సు తిరిగి అంతర్జాల ఖాతాకే జమ చేస్తామంటున్న చాలావరకు బ్యాంకు ఖాతాలకు రావడం లేదన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అద్దె ధరలు మూడింతలు పెంచారని, దీనివల్ల భక్తులకు ఆర్థిక భారం పడుతోందన్నారు. సమస్యను పరిష్కరించాలని సభాపతిని కోరారు.

### హరివాణంలో టీడీపీ సభ్యత్వ నమోదు

ఆదోని మండలం పెద్ద హరివాణం గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఆ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ నేతృత్వంలో జరిగిన సభ్యత్వ కార్యక్రమానికి జనం నుంచి భారీగా స్పందన వచ్చిందని గ్రామ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లారెడ్డి నాగప్ప, బాగోడి గోవిందు, చిదానంద, గురు రాజా, రాఘవరెడ్డి, భరత్, వీరేష్, విజయ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి మంచి స్పందన ఉందని పార్టీ సీనియర్ నాయకులు తిమ్మాపురం శేఖర్ నగడోన కిష్టప్ప అన్నారు. చిప్పగిరి మండలం తిమ్మాపురం గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారని తెలిపారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వాడ వాడలా తిరిగి సభ్యత్వాలను చేర్పుకోవాలని కోరారు.



ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ (కడప జోన్) చైర్మన్‌గా పూల నాగరాజు ప్రమాణస్వీకారానికి హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజన్నప్ప, తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు

# తాడిపత్రి నుండి ఇరాక్‌కు అరటిపండ్ల ఎగుమతి

◆విజయవాడ నుంచి వర్చువల్‌గా రైలును ప్రారంభించిన అధికారులు



తాడిపత్రి (చైతన్యరథం): తాడిపత్రి నుండి ముంబైకి, అక్కడ నుండి షిప్ ద్వారా ఇరాక్‌కు అరటిపండ్ల ఎగుమతిని ప్రారంభించారు. ఈనేపథ్యంలో శుక్రవారం అరటి ఉత్పత్తులతో వెళ్లే బనానా రైల్‌ను విజయవాడ నుంచి వర్చువల్‌గా వ్యవసాయ, మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.రాజశేఖర్ ప్రారంభించారు. తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ముంబైకి.. ముంబై నుంచి షిప్ ద్వారా ఇరాక్ దేశానికి రవాణా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, న్యూఢిల్లీ ఏపీఈడీఏ జనరల్ మేనేజర్ వినీత సుధన్షు, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్/ సీనియర్ జనరల్ మేనేజర్ అనిత బారిక్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ గుంటూరు హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసులు తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి బనానా రైల్‌ను పచ్చ జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీకృష్ణ ఇంపెక్స్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అనిష్ అగర్వాల్, ఆర్డీఓ కేశవనాయుడు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఎడి ఫిరోజ్ ఖాన్, తాడిపత్రి రైల్వే స్టేషన్ మేనేజర్ అనిల్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ హనూఫ్ కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేలో అందరూ పాల్గొనాలి

◆టీడీపీ సీనియర్ నేత మంచూరు సూచన



అట్లూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎన్పిఆర రిజిస్ట్రేషన్, వ్యక్తిగత మరుగుదొడ్ల సర్వే, హౌస్ హెల్త్ జియో ట్యాగింగ్‌లో ప్రతి కుటుంబీకులు విధిగా పాల్గొనాలని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వపరమైన సంక్షేమ కార్యక్రమాలు కానీ, ప్రభుత్వ ప్రయోజనాలు కానీ పొందాలంటే ప్రతిఒక్కరూ సర్వేలో పాల్గొని కుటుంబ వివరాలు తెలియజేయాలన్నారు. మీ చుట్టుపక్కల వారు ఎవరైనా ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళితే వారికి సమాచారం అందించి కుటుంబంలో ఎవరో ఒక వ్యక్తి వచ్చి సర్వేలో పాల్గొనే విధంగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సర్వేలో పాల్గొనకపోతే ప్రభుత్వ ప్రయోజనాలు లభించవన్నారు. అందువల్ల అందరూ సర్వేలో పాల్గొనాలని కోరారు.